# చిట్యాల భోరికి.. రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు



**– ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

ఆదిలాబాద్ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్యాల భోరి గ్రామానికి మెరుగైన రహదారి, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రహదారులు, వంతెనల నిర్మాణానికి సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

చిట్యాల భోరిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ) భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణానికి సమీపంలో ఉన్నప్పటికీ గ్రామానికి పూర్తిస్థాయిలో రహదారి, మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి రూ.80 లక్షలు, కల్వర్టు నిర్మాణానికి సుమారు రూ.50 లక్షలు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకుని గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి చిట్యాల భోరిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దయాకర్, చిట్యాల భోరి సర్పంచ్ లక్ష్మి వసంత్ కార్తీక్ దత్తు, లోహార సర్పంచ్ వాసు, రఘుపతి, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# బేల మీదుగానే రైల్వే లైన్ నిర్మించాలి



**పోస్ట్‌కార్డు ఉద్యమానికి శ్రీకారం..**
**సామ రూపేష్‌రెడ్డి**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

ఆదిలాబాద్-జైనథ్-బేల మీదుగా గడ్‌చందూర్ వరకు రైల్వే లైన్ నిర్మించాలనే డిమాండ్‌తో యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి పోస్ట్‌కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం బేల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్రధానమంత్రికి పోస్ట్‌కార్డులు రాయించి ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సామ రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2009-10 రైల్వే బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆదిలాబాద్-గడ్‌చందూర్ రైల్వే మార్గాన్ని బేల, జైనథ్ మీదుగానే నిర్మించాలని డిమాండ్ చేశారు. రైల్వే లైన్‌ను మరో మార్గం నుంచి మళ్లించే ప్రయత్నాలను అంగీకరించేది లేదన్నారు. బేల, జైనథ్ మీదుగా రైల్వే లైన్ నిర్మాణం జరిగే వరకు దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు సైతం బేల మీదుగా రైల్వే లైన్ నిర్మించాలని కోరుతూ పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను రాశారని తెలిపారు. ఈ రైల్వే మార్గం నిర్మాణంతో బేల, జైనథ్, బోరాజ్ మండలాలతో పాటు ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్య, వైద్యం, వ్యాపార రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రూప్‌రావు,

బేల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ పటేల్, సర్పంచులు వినోద్, సత్యపాల్, గోడే అవినాష్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మేకల జితేందర్, ఉప సర్పంచులు సాగర్, సురేందర్, రవి, నయన్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా.. సేవా జ్యోతి



**బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్‌లో 'సేవా జ్యోతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎస్‌టీయూ భవన్‌లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా వీక్షించారు. అనంతరం సేవా జ్యోతి కార్యక్రమంలో భాగంగా నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొనగా.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ నిర్మాణం, ప్రజా సేవ, అభివృద్ధి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సేవా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాని జన్మదిన వేడుకల సందర్భంగా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సేవ, అభివృద్ధి, దేశ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాల్లో యువత, పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద, రాందాస్, విజయ్, తాటిపెల్లిరాజు, రాకేష్, శైలేందర్, సాయి, సుమన్, భాయ్ ధోని, జ్యోతి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాలలను సందర్శించిన ఎసిఎంఓ సిహెచ్ లక్ష్మయ్య

**దండేపల్లి, అక్టోబర్ 07 (వుదయం విలేకరి):**

దండేపల్లి మండలంలోని దమ్మన్నపేట, కంచరబాయి, గిరిజన ప్రాథమిక పాఠశాలలను ఎసిఎంఒ సిహెచ్ లక్ష్మయ్య బుధవారం సందర్శించారు. పాఠశాల రిజిస్టర్లు తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పరీక్షించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందించే బ్రేక్ ఫాస్ట్ మరియు మధ్యాహ్న భోజన పథకాలను సక్రమంగా అందించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని తద్వారా మంచి ఉద్యోగం సంపాదించి మీ తల్లి తండ్రులకు మీ పాఠశాల కు మంచి పేరు తేవాలని సూచించారు. పాఠశాల లొకేషన్ కు సంబంధించి ఉదయం, మద్యాహ్నం, సాయంత్రం పాఠశాల విడుదల సమయానికి సంబంధించిన ఫొటోలు అప్లోడ్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు ఆయన వెంట ఎస్సీఆర్పి బిక్కు ఉన్నారు.

# పరకాల డివైడర్‌పై ఆరేళ్ల వృక్షాల నరికివేత



**వెల్లువెత్తుతున్న ప్రజల నిరసన!**

పరకాల, అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి):
పట్టణ సుందరీకరణలో భాగంగా ఏళ్లకు ఏళ్లుగా సంరక్షించి పెంచిన వృక్షాలను ఒక్కసారిగా నేలమట్టం చేయడంపై పరకాల పట్టణ ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఆరేళ్ల క్రితం 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతో ఆర్భాటంగా డివైడర్ మధ్యలో నాటిన చెట్లను ఇప్పుడు ఏకపక్షంగా తొలగించడంపై పలు అనుమానాలు, ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

సుందరీకరణ పేరుతో నరికివేతైనా?
గత ఆరేళ్లుగా ప్రజాధనంతో నీళ్లు పోసి, రక్షణ కల్పించి పెంచిన వృక్షాలు ఇప్పుడు పచ్చగా కళకళలాడుతున్న సమయంలో వాటిని నరికివేయాల్సిన అవసరం ఏమొచ్చిందని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. రహదారి విస్తరణ, విద్యుత్ లైన్ల ఏర్పాటు, డివైడర్ మార్పులు లేదా ట్రాఫిక్ సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారా? లేక సుందరీకరణ పేరుతోనే ఈ విధ్వంసం జరుగుతోందా? అనే విషయమై స్పష్టత కరువైంది.

అనుమతులు ఉన్నాయా? ఎవరి ఆదేశాలివి?
ఏ శాఖ అనుమతి ఇచ్చింది?: డివైడర్‌పై ఉన్న పెద్ద చెట్లను తొలగించేందుకు వన సంరక్షణ లేదా పురపాలక శాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు, ప్రతిపాదనలు ఉన్నాయా? జవాబుదారీతనం ఏది?: చెట్ల పెంపకానికి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి, ఇప్పుడు అంత తేలిగ్గా తొలగిస్తుంటే దానికి బాధ్యత వహించే అధికారులు ఎవరు? ప్రజాప్రతినిధుల మౌనం ఎందుకు?: వేదికలపై పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై సుదీర్ఘ ఉపన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పుడు కళ్లముందే చెట్లు కూలుతున్నా మౌనంగా ఉండటం వెనుక అంతరార్థమేమిటి?

ప్రజల డిమాండ్లు & ప్రశ్నలు:
చెట్ల తొలగింపుపై అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలను వెల్లడించాలని పరకాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డివైడర్ మధ్యలో పెరిగిన వృక్షాలను నరికివేయడానికి గల అసలు కారణం ఏమిటి? ఎంత సంఖ్యలో చెట్లను తొలగిస్తున్నారు? తొలగించిన ప్రత్యామ్నాయంగా వేరే చోట రీలొకేషన్ (మొక్కల మార్పిడి) లేదా కొత్తగా మొక్కలు నాటే ప్రతిపాదన ఉందా? పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న ఈ చర్యలకు బాధ్యత వహించే శాఖ ఏది?

ఏళ్ల తరబడి పెంచిన పచ్చదనాన్ని పునాదులతో సహా కూల్చివేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని, అధికారులు తక్షణమే స్పందించి బహిరంగ ప్రకటన చేయాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని పట్టణ ప్రజలు, పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్–143 పరకాల డివిజన్ పగ్గాలు



**ధనుంజయకు.**
**ఏకగ్రీవంగా ఎన్నిక.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు.**

**పరకాల, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) పరకాల డివిజన్ అధ్యక్షుడిగా కడివెండి ధనుంజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పరకాల పట్టణంలోని మహాదేవ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ధనుంజయ మాట్లాడుతూ.. పరకాల డివిజన్ పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో సహకరించిన టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్, రాష్ట్ర కార్యదర్శి రాజనారాయణ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, జర్నలిస్టులకు ధనుంజయ కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాల వేతనాల పెంపు కోసం కృషి చేస్తాం



**సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి ):**

కాగజ్ నగర్ మండలంలోని రాస్పల్లి గ్రామంలో సోమవారం రోజు పోషణ మాసం మరియు అంగన్ మిలన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లను ఆయాలను సన్మానించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు గొప్ప సేవ చేస్తున్నారని, వారి వేతనాల పెంపు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు టీనేజ్ అమ్మాయిలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి పిల్లలతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ఇంచార్జ్ బోదాసు మాధవి, డి.డబ్ల్యు.ఓ స్వరూప, సిడిపిఓ రెబెకా, సూపర్వైజర్ చందన, మాధవి, సర్పంచులు కుందరపు సుమన్, కోట వేణు నాయకులు పుల్ల అశోక్, శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా: శ్రీధర్ గౌడ్



**తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు**
**నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం**
**రైతుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి**

**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 7 (వుదయం):**

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ నూతన చైర్మన్‌గా బొగుడమిది శ్రీధర్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ అధికారి కడావత్ లక్ష్మణ్ నూతన చైర్మన్ శ్రీధర్ గౌడ్‌తో పాటు నూతన పాలకవర్గ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకవర్గ సభ్యులుగా భూమ భూపతి గౌడ్, మ్యాదరి లక్ష్మి, గుల్ల శివరాములు, బేస్త పోచవ్వ, బుమాని చిన్న దుర్గయ్య, మునిగేపల్లి సంగయ్య, జాంబికుంట జీవయ్య, బొరంచ సుశీల, కొర్ర వర్జ్యానాయక్, లంబాడి తుల్జా, కనపురం నర్సమ్మ, గడ్డం భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి నూతన చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ అక్కిడి గంగారెడ్డి, సీఈఓ మురళి, మాల్‌తుమ్మెద సొసైటీ చైర్మన్ కలాలి సురేందర్ గౌడ్, ఇంచార్జ్ తాసిల్దార్ వెంకటరెడ్డి, రెవెన్యూ అధికారి అజయ్ కుమార్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మురళీమోహన్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
నూతన చైర్మన్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానన్నారు. సొసైటీ పరిధిలోని ప్రతి రైతుకు అండగా నిలిచి వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలతో పాటు సబ్సిడీ రుణాలు అందేలా కృషి చేస్తానన్నారు. రైతులందరినీ కలుపుకొని సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అవకాశం లభిస్తుందని, అందరూ సహనం, ఓపికతో ఉంటే పదవులు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరితో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సూచించారని శ్రీధర్ గౌడ్ వెల్లడించారు.

# కార్పొరేషన్ పదవిపై.. బెజ్జంకి అనిల్‌కుమార్ ఆశలు



**- 34 ఏళ్ల రాజకీయ అనుభవం..**
**కాంగ్రెస్‌తోనే తొలి అడుగు**
**- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా**
**జాతీయ స్థాయిలో గుర్తింపు**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

విద్యార్థి దశలో మొదలైన రాజకీయ ప్రయాణం.. మూడు దశాబ్దాలు దాటినా కొనసాగుతూనే ఉంది. బాధ్యతలు మారినా.. రాజకీయ అనుభవం మాత్రం పెరుగుతూనే వచ్చింది. ఇప్పుడు అదే అనుభవంతో కాంగ్రెస్‌లో మరో బాధ్యత కోసం ఎదురుచూస్తున్నారు బెజ్జంకి అనిల్‌కుమార్. నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో కార్పొరేషన్ పదవిపై ఆయన ఆశలు పెట్టుకున్నారు. 1992లో కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యూఐతో అనిల్‌కుమార్ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మొదలై జిల్లా కన్వీనర్, జిల్లా అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. 1996 నుంచి 2007 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. విద్యార్థి విభాగంలో ఆయన నిర్వహించిన బాధ్యతలకు గుర్తింపుగా 200607లో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్నారు. అప్పటి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక ఘట్టంగా నిలిచింది.

ఎన్ఎస్‌యూఐ తర్వాత యూత్ కాంగ్రెస్‌లోనూ అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. 2007లో మెదక్ యూత్ కాంగ్రెస్ డీఆర్వోగా, అనంతరం ఏపీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. 2008 నుంచి 2010 వరకు కరీంనగర్, వరంగల్ నగరాల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. దీంతో విద్యార్థి, యువజన విభాగాల్లో సంస్థాగత అనుభవం సంపాదించారు. రాజకీయ ప్రయాణంలో తరువాతి దశల్లో వేర్వేరు బాధ్యతలు నిర్వహించినప్పటికీ.. తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చిన అనంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా కొనసాగుతున్నారు. 2024 జనవరి 4న న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్‌గా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, జిల్లాలో పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ సంస్థాగత కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నారు.

పార్టీ కోసం సుదీర్ఘ ప్రయాణం
అనిల్‌కుమార్ రాజకీయ జీవితంలో పార్టీ బాధ్యతలు మాత్రమే కాకుండా.. ప్రజా, సంస్థాగత కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేసిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో పదేళ్లపాటు పాదరక్షలు ధరించకుండా కొనసాగిన ఆయన నిర్ణయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారితీసింది. అంతేకాకుండా ఆదిలాబాద్ నుంచి బాసరకు సుమారు 160 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం, దీక్ష చేయడం వంటి కార్యక్రమాలు ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రత్యేకంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధానంగా కనిపిస్తున్న అంశం కాంగ్రెస్‌లో తిరిగి క్రియాశీలంగా కొనసాగడం. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, సంస్థాగత వ్యవహారాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. తాజా కాంగ్రెస్ కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొన్నట్లు వార్తలు నమోదయ్యాయి.

అధిష్ఠానం గుర్తింపు దక్కేనా?
సుదీర్ఘకాలం పాటు పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసిన సీనియర్లకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. అనిల్‌కుమార్ ఆశలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 34 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం, విద్యార్థి దశ నుంచి పార్టీ కోసం చేసిన కృషి ఆయనకు శ్రీరామరక్షగా మారుతాయని అనుచరులు భావిస్తున్నారు. అయితే, సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి అంశాలు ఏ మేరకు అనుకూలిస్తాయనే దానిపైనే ఆయన భవితవ్యం ఆధారపడి ఉంది. ఏదేమైనా, మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానానికి కాంగ్రెస్ పెద్దలు ఎలాంటి గుర్తింపు ఇస్తారనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుని తల్లి మృతి



**మృత దేహంపై పూలమాల వేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా.**

**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎస్.కె సైదులు తల్లి ఎస్.కె యాకూబ్ బి(66) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎస్కే యాకూబ్ పాషా సందర్శించి మృతంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె మౌలానా, ఎస్ కే రహీం, అయితే అంబేద్కర్, సోమరపు రవి, ఎస్.కె తార్మియా, రహిమాన్, అయితే ఎంకన్న, ఎస్.కె అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డెమ్మ సంబరాలకు డీజే బాక్స్



**మహిళల విన్నపానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ స్పందన..**
**మైలారంలో సౌండ్బాక్స్ సెట్ అందజేత**

**రాయపర్తి అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**

బొడ్డెమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించుకునేందుకు మైలారం గ్రామంలోని మహిళలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామంలోని బొడ్రాయి వాడలో బొడ్డెమ్మ ఆడే స్థానిక మహిళల విన్నపం మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే సౌండ్ బాక్స్ సెట్‌ను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తరఫున ఈ సౌండ్ బాక్స్ సెట్‌ను మహిళలకు అందజేశారు. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అవసరమైన సహకారం అందించడమే లక్ష్యంగా ఈ సాయం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, లేతకుల

సుధాకర్‌రెడ్డి, సంధి వంశీధర్‌రెడ్డి, వార్డు సభ్యులు పరిపాటి రవీందర్‌రెడ్డి, గాడిపెల్లి రాములు, బెల్లి ఎల్లయ్య, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్‌రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, పెరటి యాదవరెడ్డి, బోయిని కొమురయ్య, సురేందర్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట అక్టోబర్. 7 (వుదయం ప్రతినిధి.):**

చెన్నారావు పేట మండలం ఖాదర్ పేట చిన్నారి మౌనశ్రీ ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు. యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కూస కర్ణాకర్ రమ్య దంపతుల కుమార్తె మౌనశ్రీ జన్మ దిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి జిల్లా కార్యదర్శి చైతన్య రెడ్డి సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్ ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు బండి హరీష్ మాజీ

ఎంపీటీసి ఉప్పుల దేవేందర్ సొసైటీ డైరెక్టర్ పెంతల రమరాజు పెండ్లి ఐలయ్య వార్డ్ మెంబర్ పెండ్లి మల్లయ్య పెండ్లి రాజేందర్ కూస రాజశేఖర్ గూడ రమణారెడ్డి రవి చెంచు నాగరాజు చెవ్వ యాదగిరి మేడిద

## గ్రామంలోని విద్యుత్ స్తంభాల వెంట విద్యుత్ లైట్లకు అల్లుకపోయిన ముళ్లతీగలపొదలను తొలగింపు



**గ్రామ సర్పంచ్ దాసరి రమేష్.**

**ఖానాపురం, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ బజారులోని కరెంటు స్తంభాల వెంట విద్యుత్ లైట్లకు అల్లుకుపోయిన ముళ్లతీగలపొదలను చెత్తాచెదారం గ్రామ పంచాయితీ సిబ్బందిచె తొలగిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని కరెంటు స్తంభాలకు వేసిన లైట్లు వద్ద అల్లుకపోయిన ముళ్లతీగలపొదలను తొలగించి చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేసిలైట్లకుఅంతరాయం ఏర్పడకుండా బజార్లో నడిచే ప్రజలకు ఇబ్బంది లేకుండా వెలుతురు ఎక్కువగా ఉండే

విధంగా స్తంభాలకులైట్లకు అల్లుకున్న తీగలపొదలను తొలగించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వాడ యువకులు కామిశెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మోటార్ల చోరీకి అడ్డుకట్ట



**ఏంటీఎఫ్ సిబ్బందిని అభినందించిన జీఎం రాధాకృష్ణ..**

**మంచిర్యాల/మందమర్రి అక్టోబర్ 07(వుదయం ప్రతినిధి):**

సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఎస్అండ్‌పీసీ, ఎంటీఎఫ్ సిబ్బంది అప్రమత్తత అభినందనీయమని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఉదయం మంజునాథ ఫంక్షన్‌హాల్ ఎదురుగా ఉన్న సోలార్ ప్లాంట్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యాన్‌ను ఎంటీఎఫ్ సిబ్బంది తనిఖీ చేయగా, అందులో సింగరేణికి చెందిన రెండు ఖరీదైన కరెంట్ మోటార్లు తరలిస్తున్నట్లు గుర్తించారు. వ్యాన్‌తో పాటు మోటార్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సకాలంలో స్పందించి సంస్థ ఆస్తులను కాపాడిన సెక్యూరిటీ సిబ్బందిని జీఎం రాధాకృష్ణ శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

*** గ్రామాల అభివృద్ధికి పెద్దపీట.. పంచాయతీ భవనాల నిర్మాణానికి శ్రీకారం***
*** ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వసతులు***
*** ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం.. పంచాయతీ భవనాలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన**

**ఊర్కొండ, అక్టోబర్ 07: వుదయం ప్రతినిధి**

ఊర్కొండ మండలంలోని జకినాలపల్లి, నర్సంపల్లి, గుండ్లగుంటపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన పరిపాలన, ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామపంచాయతీ భవనాలు పూర్తయితే ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని తెలిపారు.జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కోసం రెడ్ రన్ కార్యక్రమం



**నారాయణపేట టౌన్ అక్టోబర్ 7(వుదయం ప్రతినిధి)**

హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై ప్రజ ల్లో అవగాహన కల్పించ డం, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం, ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణం లక్ష్యంగా రెడ్ రన్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్ రన్‌లో ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్య క్రమం ద్వారా హెచ్ఐవీపై అవగాహన - వివక్షకు దూరం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణకు సురక్షితమైన జీవన విధా నాన్ని పాటించాలని, అను మానం ఉన్నప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవీ పరీక్షలు మరియు కౌన్సెలింగ్ పొందాలని అధికారులు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమాజం అండగా నిలవాలని, వారి పట్ల ఎలాంటి వివక్ష చూప కూడదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.మెర్సీ వసంత, డాక్టరు.సీ హెచ్ శంకర్.ప్రోగ్రామ్ ఆఫీసర్ హెచ్ ఐ వి,టీబీ డాక్టర్.సత్యప్రకాశ్ రెడ్డి , శ్రీధర్ టీబీ కో ఆర్డినే టర్.యన్ సి సి.విద్యార్థులు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపు



**వుదయం ప్రతినిధి**

నిజాంపేట మండలం షౌకత్ పల్లి గ్రామం లో లయన్స్ క్లబ్ అఫ్ రామాయంపేట ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారిచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఇందులో ఈసీజీ మరియు బీపీ వైద్య పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సుమారు 75మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో స్థానిక SI రాజేష్ పాల్గొని ఆన్లైన్ మోసం గురించి ప్రజలకు అవగహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత బాబు,ఉపసర్పంచ్ సూర రాములు, EX ఉప సర్పంచ్ రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీడి తిరుపతి,సెక్రటరీ భూర్గుపల్లి శివకుమార్, చికోటి వెంకటేశం తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కేటాయించిన ఫ్లాట్లలో నివాసం ఉండాల్సిందే



**ఫ్లాట్లు ఖాళీగా ఉంచితే కేటాయింపు రద్దు: హౌసింగ్ అధికారులు**

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 7)**

తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (TGHCL) చీఫ్ ఇంజినీర్ చైతన్య కుమార్, హౌసింగ్ శాఖ సంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతి రావు, ప్రాజెక్ట్ డివిజన్ ఈఈ రవీందర్, అసిస్టెంట్ ఇంజినీర్లు రాహుల్,సత్యనారాయణ కలిసి సంబంధిత ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సందర్శనసంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరు ఫేస్ 2 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో 9 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (STP)ను అధికారులు సందర్శించి పనితీరును పరిశీలించారు.
అలాగే దసరా నాటికి ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ పార్కు ప్రాంగణాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. కేటాయించిన ఫ్లాట్ల నివాసం ఉండాల్సిందే. అనంతరం హౌసింగ్ ఫ్లాట్ల లబ్ధిదారులతో అధికారులు మాట్లాడారు. అర్హత పొందిన లబ్ధిదారులు తమకు కేటాయించిన ఫ్లాట్లను త్వరగా స్వాధీనం చేసుకుని నివాసం ఉండాలని సూచించారు. ఫ్లాట్లను స్వాధీనం చేసుకోకుండా ఖాళీగా ఉంచితే, నిబంధనల ప్రకారం ఫ్లాట్ కేటాయింపును రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు లబ్ధిదారులకు స్పష్టం చేశారు.

# బియ్యం ధరలపై దరువు!



**నాలుగు నెలల్లో కిలోకు రూ.28 పెంపు.. సామాన్యుడి వంటింటిపై మోత**
**రూ.55 నుంచి రూ.83కు సన్నబియ్యం.. రూ.60 దాటిన నాసిరకం రకాల ధరలు**

**గద్వాల, అక్టోబర్ 07 (వుదయం బ్యూరో)**

బియ్యం ధరలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందా? నాలుగు నెలల్లోనే కిలో ధర ఏకంగా రూ.28 వరకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు రూ.55కు లభించిన సన్నబియ్యం ఇప్పుడు రూ.83 వరకు చేరింది. నాణ్యత తక్కువగా ఉన్న బియ్యం ధర కూడా రూ.60 దాటింది. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల వంటింటి ఖర్చులు ఒక్కసారిగా పెరిగాయి. ధరల పెరుగుదల వెనుక అసలు కథేంటి? బియ్యం ధరలు పెరగడానికి కారణాలుగా పంట దిగుబడి తగ్గడం, వర్షాభావ పరిస్థితులు, యాసంగి సాగు విస్తీర్ణం తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి పెరిగిన డిమాండ్ వంటి అంశాలను వ్యాపార వర్గాలు ప్రస్తావిస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం కూడా ధాన్యం ఉత్పత్తిపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కానీ.. ఉత్పత్తి తగ్గితే ఇంత భారీగా ధరలు ఎందుకు పెరగాలి? మార్కెట్‌లో నిజంగా బియ్యం కొరత ఎంత ఉంది? నిల్వలు ఎక్కడ ఉన్నాయి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. మిల్లుల వద్ద ఏం జరుగుతోంది? బియ్యం సరఫరా వ్యవస్థపై కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిల్లర్ల అక్రమాలు, ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టడం, రేషన్ బియ్యం రీసైక్లింగ్ వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. ఇవి నిజమైతే ప్రజల కోసం ఉద్దేశించిన ధాన్యం మార్కెట్‌లోకి ఎలా చేరుతోంది? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నది కీలక ప్రశ్న.ధాన్యం నుంచి బియ్యం వరకు ప్రతి దశలో పారదర్శకత లేకపోతే.. చివరికి దెబ్బ తినేది వినియోగదారుడే. పొరుగు రాష్ట్రాలకు తరలింపు.. ఇక్కడ ధరల మోత? తెలుగు రాష్ట్రాల్లో బియ్యం డిమాండ్‌కు తోడు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కొనుగోళ్లు పెరిగినట్లు చెబుతున్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నిల్వలపై ఒత్తిడి పెరిగితే ధరలు పెరగడం సహజమే. అయితే ఎంత పరిమాణంలో ధాన్యం, బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలుతోంది? దాని ప్రభావం స్థానిక మార్కెట్‌పై ఎంత ఉంది? అనే అంశాలపై స్పష్టమైన గణాంకాలు అవసరం. సామాన్యుడి బడ్జెట్‌కు మరో షాక్ బియ్యం.. ప్రతి ఇంటి నిత్యావసరం. కిలోపై రూ.10, రూ.20 పెరుగుదల కూడా నెలాఖరులో కుటుంబ బడ్జెట్‌ను కుదేలు చేస్తుంది. అలాంటిది నాలుగు నెలల్లో కిలోపై రూ.28 వరకు పెరుగుదల అంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే నిత్యావసరాల ధరలతో సతమతమవుతున్న కుటుంబాలకు బియ్యం ధరల పెరుగుదల మరో భారంగా మారింది. ప్రభుత్వం లెక్కలు తేల్చాల్సిందే! బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ధాన్యం నిల్వలు ఎంత? మిల్లుల వద్ద ఎంత ఉంది? మార్కెట్‌లోకి ఎంత బియ్యం వస్తోంది? ఇతర రాష్ట్రాలకు ఎంత తరలుతోంది? రేషన్ బియ్యం పక్కదారి పడుతోందా? వంటి అంశాలపై సమగ్ర తనిఖీలు, పర్యవేక్షణ అవసరం.

**ధరల పెరుగుదల వెనుక సహజ కారణాలున్నాయా.. లేక సరఫరా వ్యవస్థలోని లోపాలూ ఉన్నాయా?**

ఈ ప్రశ్నకు సమాధానం దొరికే వరకు బియ్యం ధరల మోత మాత్రం సామాన్యుడి వంటింటిపై కొనసాగుతూనే ఉంటుంది.

# ఎస్. ఐ. ఆర్ ను పారదర్శకంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**మహబూబ్ నగర్**

**మహబూబ్ నగర్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్.**



పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశమని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్.ఐ.ఆర్) మహబూబ్ నగర్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అన్నారు.
బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులలు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు.
ముందుగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల ఈఆర్‌ఓలు ఆయా నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై అబ్జర్వర్‌కు వివరించారు. ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, పెండింగ్‌లో ఉన్న నోటీసులు, నిర్వహించిన హియరింగ్‌లు, మృతులు, వలస వెళ్లిన ఓటర్లు, 2002 నాటి ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని కేసులు, ఇతర అనామలీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలెక్టోరల్ రోల్ పరిశీలకులు, సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, ఆయా పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బి. ఎల్. ఎ) వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది అనే అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయడంలో రాజకీయ పార్టీలు, బి.ఎల్.ఎ లు అధికారులకు సహకరించాలని కోరారు.
దీనిపై స్పందిస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో జిల్లా యంత్రాంగం, సర్ ప్రక్రియను సవ్యంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నారని , ఎలాంటి ఇబ్బంది లేదని, సర్ లో భాగస్వాములైన జిల్లా కలెక్టర్, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లు,
మొదలుకొని కిందిస్థాయి బూత్ లెవెల్ అధికారుల (బి.ఎల్.ఓ) వరకు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అయితే పట్టణ ప్రాంతాల్లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మున్సిపల్ సిబ్బందిని కూడా ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని అన్నారు.
ముఖ్యంగా ఉద్యోగస్తులకు కూడా నోటీసులకు స్పందించేలా ఆయా శాఖల అధికారులకు తెలుపాలని కోరారు. బి.ఎల్.ఓ లు , మున్సిపల్ సిబ్బంది ఓటర్లను చైతన్యం చేయాలని అన్నారు. అనంతరం ఓటరు జాబితా పరిశీలకులు సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ఎస్.ఐ.అర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాను పూర్తి పారదర్శకంగా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని, ఇందులో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పని చేస్తే సాధ్యమవుతుందని అన్నారు. పెండింగ్ నోటీసులు జారీ పూర్తి చేయాలని , నిర్దేశిత గడువు లోగా సర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన సూచించారు
ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లు, ప్రతి బి.ఎల్. ఓ తో వారి పరిధిలో జారీ చేసిన నోటీసులు , అందుకున్న వారి వివరాలు, అలాగే నోటీసులకు సమాధానం ఇస్తూ ధ్రువపత్రాలు సమర్పించిన వారు, నోటీసులకు సమాధానం లేని రాని వారి విషయంలో తీసుకుంటున్న చర్యలు, నోటీస్ అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలు సమర్పిస్తున్నారు అన్న విషయాలపై క్షుణ్ణంగా సమీక్షించాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు డాక్యుమెంట్స్ సమర్పణ విషయంలో అవగాహన కలిగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ వారీగా బూత్ లెవెల్ ఏజెంట్ ల నియామకం చేయాలని అన్నారు.
ఒక ఓటర్ కు రెండు చోట్ల ఓటు హక్కు లేకుండా నోటీసు జారీ చేసి ఒక చోటే ఓటు హక్కు ఉండేలా చూడాలని, సర్ ప్రక్రియలు ఎక్కడైనా సమస్యలు ఉంటే అలాంటి వాటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరించాలని చెప్పారు. ఎన్నికల జాబితా తయారీ అనుమానాస్పద కార్యక్రమం కాదని, పూర్తి పారదర్శకంగా, అందరికీ తెలియజేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, సర్ ప్రక్రియ పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందన్నారు . జాబితా తయారీలో ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్. ఓ లు పూర్తి జాగ్రత్తగా ఉండాలని, అలాగే పార్టీల ప్రతినిధుకలిసి పని చేస్తే తప్పులు లేని జాబితా తయారవుతుందని చెప్పారు.
జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ నోటీసులు, హియరింగ్ ప్రక్రియ నిర్దేశిత గడువు కు ముందుగానే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్ ప్రక్రియలో జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, సమావేశంలో వారు దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు
సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు, నియోజకవర్గాలు, ఈ. అర్. ఓ లు , ఎ .ఈ.ఆర్. ఓ లు, బి.ఎల్.ఓ, బి ఎల్ ఏ నియామకం, సర్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని వివరాలన్నింటినీ వివరించారు.
జిల్లాలో రేషనలైజేషన్ తర్వాత 862 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి బిఎల్ఓ ను నియమించడం జరిగిందని, అలాగే 2316 మంది బి.ఎల్.ఎ లు ఉన్నారని , 732488 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 103086 మంది చనిపోయిన, గుర్తించలేని, డబుల్ ఓటర్లు పోగా
ఆగస్టు 17 న ముసాయిదా జాబితా ప్రకారం 629402 మంది నమోదయ్యారని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లలో అక్షర దోషాలు, చిరునామా, వయసు తదితర విషయాలలో తేడాలున్న 236590 మంది ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశామని, విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గం ఈ.ఆర్. ఓ, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి . ఆర్.ఓ ఎ.నిర్మల, ఆర్ . డి.ఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఎ.ఈ. ఆర్. ఓ లు, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పల్లెలకు మహర్దశ!

**• వెల్టూరులో రూ. 60 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**
**• అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**
**— ప్రారంభోత్సవాల్లో నిర్మల జగ్గారెడ్డి ఉద్ఘాటన**

**సదాశివపేట అక్టోబర్ 07 (వు ద యం):**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలోనే పల్లెల ముఖచిత్రం సమూలంగా మారుతోందని, గ్రామాల సమగ్ర వికాసం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకురాలు నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సదాశివపేట మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద మంజూరైన రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులతో పాటు, మరో రూ. 30 లక్షల నిధులతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. దేశానికి వెన్నెముకైన అన్నదాతల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక రీతిలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని ఆమె కొనియాడారు.
ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్దన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్, ముఖ్య నాయకులు ప్రభు, సురేష్, చోటు, మల్లన్న, ఈశ్వర్, సామిల్, రాజు, శ్రీకాంత్ పటేల్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సుందర్, రాకేష్‌లతో పాటు పలు గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలీబాబా 40 దొంగల మాదిరిగా రేవంత్ రెడ్డి పాలన

**గజ్వేల్, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**



రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు, ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై, ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టూ డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో అధికారులు తొమ్మిది రోజుల పాటు సర్వే నిర్వహించినా ఫామ్ హౌస్‌లో ఒక గజం భూమి కూడా అదనంగా లేదని తేలిందన్నారు. కేసీఆర్ హయాంలో కలేశ్వరం, మల్లన్న సాగర్, మిషన్ భగీరథ, రైతుబంధు సహా విద్యుత్, విద్య రంగాల్లో ఊహించని ప్రగతి సాధిస్తే, రేవంత్ రెడ్డి తన వెయ్యి రోజుల పాలనలో రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఏ ఒక్క కొత్త ప్రాజెక్టు నిర్మించలేకపోయారని ఎద్దేవా చేశారు.
హైదరాబాద్‌లో 22A పేరుతో రేవంత్ రెడ్డి తన వర్గంతో కలిపి 'అలీబాబా 40 దొంగల' తరహాలో భూములు దోచుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ అసమర్థత వల్లే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని, పరిజ్ఞానం ఉంటే రేవంత్ రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు గచ్చిబౌలిలోని 200 ఎకరాలలో లేఅవుట్ చేసి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో మోడల్ కాలనీ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాదాస శ్రీనివాస్, నవాజ్ మీరా, పద్మాబాయి నర్సింగరావు, గూడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# భోగ్ భండార్ అన్నదాన కార్యక్రమం

**వుదయం మనూరుఅక్టోబర్ :7**

పరిధిలోని ఆకలైతాండ, శేరితాండ, గైరాన్ తాండ, చాలితాండతో పాటు కంగ్టి మండలంలోని తుకారాం తాండలో పౌరా దేవి శేఖర్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో భోగ్ భండార్ అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్, బంజారా నాయకులు రవీందర్ నాయక్, ఎంపీపీ రామారావు, తండా నాయకులు, పూజారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కారభారీలు, భవాని దీక్షాదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేఖర్ మహారాజ్ గారు భవాని దీక్షాదారులకు పలు సూచనలు, ఆశీర్వచనాలు అందించారు. పిల్లలను తప్పని సరిగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా జీవించాలని సూచించారు.అలాగే రామ్ రావ్ మహారాజ్ గారి ఆదేశాలు, మార్గదర్శకాలను పాటిస్తూ తండాల్లో ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ దీక్షాదారులను ఆశీర్వదించారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతి తండా సుభిక్షంగా ఉండాలని కోరుకుందాం.

# వెంకటాపూర్‌లో ఘనంగా 'పోషణ మాసం' వేడుకలు



**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: నిర్మల జగ్గారెడ్డి**

**వెంకటాపూర్**

**సదాశివపేట అక్టోబర్ 07 (వు దయం):**

సదాశివపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సెక్టార్ స్థాయి 'పోషణ మాసం' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా జీవించగలరని పేర్కొన్నారు. ప్రత్యేకించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య పోషకాహారం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న బలవర్ధకమైన బాలామృతం, కోడిగుడ్లు, అలాగే పోషక విలువలతో కూడిన ఒక పూట సంపూర్ణ భోజనాన్ని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సదాశివపేట సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమానికి గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. అంగన్‌వాడీల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు, సేవలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచి సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షుడు సందీప్, ఉపసర్పంచ్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్ పాల్గొన్నారు. అలాగే పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, హెల్త్ సూపర్వైజర్, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ ముద్ద రాములు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీహరి



**మాగనూర్ అక్టోబర్ 07 (వుదయం న్యూస్)**

మాగనూరు మండలం కొల్పూర్ గ్రామ సర్పంచ్ ముద్ద రాములు ఇటీవల మృతి చెందడంతో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఈ రోజు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# పింఛన్ లబ్ధిదారుల వివరాలను పరిశీలించిన డిప్యూటీ సీఈవో

**తెలకపల్లి, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

తెలకపల్లి మండలంలో బుధవారం నాగర్ కర్నూల్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ కొత్తగా మంజూరైన పింఛన్ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.కొత్త పింఛన్ల జాబితాలో పేర్లు వచ్చిన వారి అర్హతలపై ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. రామిరెడ్డిపల్లి, కమ్మారెడ్డిపల్లి, పెద్దూరు తదితర గ్రామాల్లో దాదాపు 40 మంది లబ్ధిదారుల వివరాలను పరిశీలించి అర్హతలను నిర్ధారించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**నాగర్ కర్నూల్, అక్టోబరు 7 (వుదయం బ్యూరో):**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. నందివడ్డేమాన్ గ్రామానికి చెందిన చెన్నయ్య కొద్ది రోజుల క్రితం మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు.ఈ కేసును విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రామ్ గోపాల్ నిందితుడికి 2 రోజుల జైలు శిక్షతో పాటు 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ విషయాన్ని నాగర్ కర్నూల్ ఎస్ఐ వెంకట్ రెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో

తెలిపారు. జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.




# ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు

**విద్యార్థులకు నూతన స్పోర్ట్స్ యూనిఫామ్‌ల పంపిణీ**

**అక్బర్ పేట భూంపల్లి అక్టోబర్ 07 ( వుదయం ప్రతినిధి )**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలం పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్‌ను ఘనంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నూతన స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న నిజాంపేట గ్రామ సర్పంచ్ పీరాల మహేష్, రామేశ్వరంపల్లి సర్పంచ్ రజిత దశరథ కుమార్,బొప్పాపూర్ సర్పంచ్ మాధవనేని భానుప్రసాద్, ఖాజీపూర్ సర్పంచ్ భాగ్యలక్ష్మి చిరంజీవి,మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దోర్నాల యాదగిరి,బిజెపి మండల అధ్యక్షుడు దీవ సుధాకర్ రెడ్డి, మండల విద్యాఅధికారి అంజయ్య గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి నాయకులు నవీన్, రామకృష్ణ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు చిరంజీవి, దశరథ కుమార్,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 71 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**డీసీఎం వాహనంలో 154 బ్యాగుల అక్రమ తరలింపు.. ఒకరి అరెస్టు**

**అక్రమ రేషన్ బియ్యం దందాపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజల డిమాండ్**

**దుబ్బాక ప్రతినిధి (అక్బర్‌పేట-భూంపల్లి) , అక్టోబర్ 08, వుదయం:**

రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భారీగా రేషన్ సన్న బియ్యం పట్టుబడింది. అర్ధరాత్రి వేళ డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 154 బ్యాగులలో ఉన్న 71 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్బర్‌పేటభూంపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 7వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో చిట్టాపూర్ గ్రామ శివారులో భూంపల్లి పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో డీసీఎం వాహనాన్ని తనిఖీ చేయగా 154 బ్యాగుల్లో రేషన్ సన్న బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఉన్న నూనె శేఖర్ (28), చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సదిక్ అనే వ్యక్తికి విక్రయించేందుకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. దీంతో డీసీఎం వాహనంతో పాటు 71 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

**అక్రమ దందాపై నిఘా పెంచాలి**

దుబ్బాక నియోజకవర్గ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై తరచూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దుబ్బాక మండలం చికోడ్, తిమ్మాపూర్, అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని చిట్టాపూర్ తదితర ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం పట్టుబడిన సందర్భాల్లో కేసుల నమోదు వరకు చర్యలు పరిమితమవుతున్నాయని, తదుపరి అక్రమ రవాణాను అరికట్టేందుకు మరింత కఠినమైన పర్యవేక్షణ అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వారిపై పోలీసులు, టాస్క్‌ఫోర్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో ప్రత్యేక నిఘా పెట్టి, తరచూ తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# అచ్చంపేటలో కాంగ్రెస్ ఓటు బచావో ర్యాలీ

**అచ్చంపేట, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

ఓటు హక్కు పరిరక్షణలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన 'ఓటు బచావో దేశ్ బచావో' ఉద్యమంలో భాగంగా తెలంగాణలో జిల్లా, బ్లాక్ స్థాయిలో నిరసన ర్యాలీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అచ్చంపేటలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి ఓటు చోరీని అరికట్టాలని, ఓటు హక్కును కాపాడాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో తెలంగాణలో సుమారు 92 లక్షల ఓట్లు తొలగించారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించిన నేపథ్యంలో ఈ ర్యాలీలు చేపడుతున్నామన్నారు.అర్హులైన ఏ ఒక్కరి ఓటునూ పోనివ్వబోమని, ఓట్లు గల్లంతైన బాధితులను ఏకం చేసి ఉద్యమం చేస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.అక్టోబరు 10 నుంచి 20 వరకు బ్లాక్ స్థాయి మార్చ్‌లు ఎస్డీఎం కార్యాలయాల వరకు, అక్టోబరు 25 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి గ్రామంలో గ్రామ చౌపాల్ లు, ఇంటింటికి వెళ్లి తొలగించిన ఓట్లను తిరిగి నమోదు చేయించే కార్యక్రమం చేపడతామని నాయకులు తెలిపారు.

ఈ ర్యాలీలో అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల సమీక్షా సమావేశ ముఖ్యాంశాలు

**మహబూబ్ నగర్**



వ్యవసాయ,ఉద్యాన సాగు ఉత్పత్తి ద్వారా రైతులు అధిక ఆదాయం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ,సహకార శాఖల కార్యదర్శి కే.సురేంద్ర మోహన్ అన్నారు.బుధవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ,మార్కెటింగ్,సహకార శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో పత్తి తేలిక నేల స్వభావం కారణంగా కొంత పత్తి పంట దెబ్బతిందని అన్నారు

జిల్లాలో వరి సాగు ఆలస్యంగా నాట్లు వేశారని ఆగస్టు వరకు కూడా వేశారని,అక్టోబర్ చివరి నుండి ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారి వివరించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద బ్యానర్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించిన 7 ధాన్యం వెరైటీలకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొనాలని తెలిపారు.పత్తి, జొన్నలు మార్కెట్ లో ఎం ఎస్.పి కంటే ఎక్కువ రేటు లభిస్తుందని అధికారులు వివరించారురబీ సాగు ప్రణాళిక పై సమీక్షించి రైతులకు అవసరమైన విత్తనాలు సిద్ధంగా ఉంచాలని అన్నారు.

జిల్లాలో ఉద్యాన పంటల సాగు 656 ఎకరాల నుండి 3160 ఎకరాల వరకు పెరిగిందని,రైతులు వరి, పత్తి సాగు నుండి ఉద్యాన పంటలు చేపట్టి అధిక ఆదాయం పొందుతున్నట్లు ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్ వివరించారుఅందువల్ల రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ లకు మించి బయట ఎక్కువ ధర వచ్చేలా ఉంటే ప్రత్యేకించి రైతు ఉత్పాదక సంస్థల ద్వారా వారికి మరింత ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు..

హైదరాబాద్ కు జిల్లా దగ్గర గా ఉన్నందున జిల్లాలో వ్యవసాయ,సహకార శాఖ ద్వారా ఉన్న 17 రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్,ఎగుమతి ద్వారా రైతులు అధిక ఆదాయం లభించేలా తగు ప్రణాళిక తో చర్యలు తీసుకోవాలని అన్నారు మహిళా సంఘాలు బెనీషా బ్రాండ్ తో చురుగ్గా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,అదే విధంగా రైతు ఉత్పత్తి సంఘాలను ఒక తాటి పైకి తెచ్చి పాలమూరు బ్రాండ్ తో వారిని వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దాలని అన్నారు.,ఇందుకు వ్యవసాయం పంట ఉత్పత్తులపై బయ్యర్స్,సెల్లర్స్ సమావేశాలు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ లో ప్రైవేట్ కంపెనీలతో అనుసంధానం చేయాలని,వారు సంఘాలకు

**శిక్షణా నిస్తారని అన్నారు.**

రైతు ఉత్పత్తి సంఘాల కొనుగోలు ప్లాన్ డి.పి.ఆర్.తయారు చేస్తే NCDC నుండి 2 కోట్ల వరకు రుణం అందిస్తుందని అన్నారు.రైతులు సబ్సిడీ పథకాలు పొందేందుకు,ఎరువులకు, కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ఐడి కచ్చితం చేసినందున త్వరగా ఫార్మర్స్ ఐడిని పూర్తిచేయాలని ఆదేశించారు.

జివ్యవసాయాన్ని శాస్త్రబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించేలా రైతులను చైతన్యం చేయాలన్నారు. పంట మార్పిడి, సెరికల్చర్ ,హార్టికల్చర్ ను ప్రోత్సహించాలని, సెరికల్చర్ పెంచాలని,చిన్న,సన్నకారు,పేద రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు అలాగే కూరగాయల సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ,వివిధ మార్గాల ద్వారా రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తులో రైతును కాపాడుకుంటేనే అందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయ, ఉద్యాన, సహకార, తదితర శాఖల సమీక్ష సందర్భంగా వివరాలను తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ,డి ఆర్.ఓ ఏ .నిర్మల,జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్,జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాల మణి ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# జటప్రోలులో యంగ్ ఇండియా స్కూల్ పనుల పరిశీలన

**కొల్లాపూర్, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**



కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోలులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు.పాఠశాల భవన నిర్మాణం, ఇప్పటివరకు పూర్తయిన పనులు, తదుపరి చేపట్టాల్సిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అనంతరం మంత్రి అక్కడ కాసేపు క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**



పెన్షన్ లబ్ధిదారుల వివరాల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు.

శ్రీరంగాపూర్ మండలం కంబాలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్, డీఆర్డీఓ ఉమా మహేశ్వర్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుల వివరాలు, వారి దరఖాస్తులు, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వెరిఫికేషన్ సందర్భంగా లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలు, ధ్రువపత్రాలను సక్రమంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఉపాధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో వీబీజీ రామ్జీ పథకం కింద చెరువు ఇన్‌లెట్, అవుట్‌లెట్ కాలువల వద్ద కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీలతో నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలు, పనుల నిర్వహణకు సంబంధించిన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్దేశించిన ప్రకారం పనులను పూర్తి చేయాలని సూచించారు.

కూలీలకు తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పనుల ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు.పెన్షన్ వెరిఫికేషన్, ఉపాధి హామీ పనుల అమలులో అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియలను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్న ఎన్నికల కమిషన్‌పై చర్యలు తీసుకోవాలి

**ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి - అచ్చంపేటలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి : AISF రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**అచ్చంపేట,అక్టోబర్ (వుదయం ప్రతినిధి)**




విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని AISF తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (AISF) నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట TNGO భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు:**

దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను తొలగించేందుకు ఎన్నికల వ్యవస్థలో కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**రూ.11 వేల కోట్లకు పైగా బకాయిలు:**

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.11,000 కోట్లకు పైగా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం నుంచి రూ.7,000 కోట్లు, ఆ తర్వాత రూ.4,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ సమస్యలపై దృష్టి సారించడం లేదని, "మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ పరిష్కారాలు గడప కూడా దాటడం లేదు" అని ఎద్దేవా చేశారు.

**విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి:**

బకాయిల కారణంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అనేక సంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

డిమాండ్లు: GO MS No. 7, 8, 9లను వెంటనే రద్దు చేయాలి

విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలి, ఖాళీ టీచర్, MEO, DEO, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై చర్యలు తీసుకోవాలి, నాణ్యమైన భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం కల్పించాలి

**అచ్చంపేటలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి:**

అచ్చంపేట ప్రాంతంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు బాసర ట్రిపుల్ ఐటీ తరహా విద్యాసంస్థ ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. గ్రామీణ, గిరిజన, పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉన్నత విద్య అందేలా చూడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో AISF రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుముల ప్రేమ్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరేష్, అచ్చంపేట నాయకులు ఫన్నీ చరణ్, శ్రావణ్, ప్రిన్స్ పాల్గొన్నారు.

# వేరుశనగ రైతులకు డీకార్టికేటర్ ఎంతో ఉపయోగకరం కలెక్టర్

**అచ్చంపేట, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**





వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పంట అనంతర ప్రక్రియలో శ్రమను ఆదా చేసేందుకు అందుబాటులోకి తెచ్చిన డీకార్టికేటర్ యంత్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.

ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ డీకార్టికేటర్ యంత్రం పనితీరును కలెక్టర్ బుధవారం సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి పరిశీలించారు.

యంత్రం పనితీరు, సామర్థ్యం, ఒకేసారి ఎంత పరిమాణంలో వేరుశనగను శుభ్రపరిచి గింజలను వేరు చేయగలదు, రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

చిన్న, సన్నకారు రైతులకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల పంట అనంతర పనుల్లో శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు. రైతులు ఈ యంత్రాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ, పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నాణ్యతా ప్రమాణాలతో ఫార్మ్ పాండ్ పనులు పూర్తి చేయాలి

**రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడేలా పనులు చేపట్టాలి**

**అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు**

**గద్వాల అక్టోబర్ 07 (వుదయం కరస్పాండెంట్)**

కేటీ దొడ్డి మండలంలోని వెంటపురం, పాతపాలెం గ్రామాల్లో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. నర్సింగ్ రావు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఫార్మ్ పాండ్ పనుల పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్.. పనుల నాణ్యత, అమలు తీరు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా లేదా అనే అంశాలను తనిఖీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు, వ్యవసాయానికి ప్రయోజనం చేకూరే విధంగా ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫార్మ్ పాండ్‌ల ద్వారా వర్షపు నీటిని సంరక్షించడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యతను మెరుగుపరిచేలా పనుల రూపకల్పన ఉండాలని పేర్కొన్నారు. అలాగే చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులు, కొలతలు, ఇతర వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పనులను పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# పేట జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా జమీర్ పాషా



**నారాయణపేట అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా జమీర్ పాషా ఎన్నిక అయినా సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నివాసంలో జమీర్ పాషా కు శాలువా కపి ఘనంగా సన్మానించారు. జమీర్ పాషా మాట్లాడుతూ నన్ను నమ్ముకుని పార్టీ జిల్లా మైనార్టీ బాధ్యతలు ఇచ్చినందుకు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మకి ,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీకి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ పాండు రెడ్డికి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు జగన్మోహన్ సింగ్ జి కి, మాజీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ కి, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ కి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబలికి ,పట్టణ అధ్యక్షులు పోశాల్ వినోద్ కి, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్ కి, వైస్ చైర్ పర్సన్ జి ఆర్ మంజులా రెడ్డికి, ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు రామయ్య గౌడ్ కి, బిజెపి సీనియర్ నాయకులు కొండయ్యకి , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అమ్మవారి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికల పంపిణీ



**కల్వకుర్తి, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను గడపగడపకు, ప్రముఖులకు అందజేస్తున్నారు.

ఇందులో భాగంగా అక్టోబరు 11 నుంచి కల్వకుర్తి పట్టణంలో జరగనున్న నవరాత్రి ఉత్సవాలకు రావాలని కోరుతూ బుధవారం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఆకుతోట రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి స్వామికి శాలువాలు కప్పి అభినందిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేశారు.

అదేవిధంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డి, తహసీల్దార్ ఇబ్రహీం, డీటీ కలిమిచర్ల రాఘవేందర్‌కు ఆహ్వాన పత్రికలు అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివకుమార్, కొండూరి గోవర్ధన్, చంద్రకుమార్, హకీమ్ రాజేష్, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, వేణుగోపాల్, మండల అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సంబు ముత్యాలు, ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**అచ్చంపేట, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

శ్రీశైల దేవస్థానం ఉత్తర ద్వారంగా భాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన మర్యాద హరీష్ రెడ్డి దంపతులు ఆలయంలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానానికి రూ.1,11,600 విరాళంగా అందించారు. ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలు బాగున్నాయని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విరాళం అందించిన దాతలకు ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, పాలక మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన అర్చకులు వీరయ్య ఆశీర్వచనం అందించి సన్మానించారు.



# ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి వి.సి. సమీక్ష




**మహబూబ్‌నగర్**

తెలంగాణలోని ప్రగతి/పీఎంజీ (PRAGATI/PMG) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలపై బుధవారం ఢిల్లీ నుంచి భారత ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి (కో ఆర్డినేషన్) మనోజ్ గోవిల్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న నీటిపారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడంపై చర్చించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్-డోన్ రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిని కలెక్టర్ వివరించారు. రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణ దాదాపుగా పూర్తయిందని, స్వల్పంగా మిగిలి ఉన్న భూసేకరణను కూడా త్వరలోనే పూర్తిచేస్తామని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టర్ తో పాటు ఆర్.డి.ఓ నవీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు

**అర్హతలు, నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే రిజిస్ట్రేషన్, రెన్యువల్**
**స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి**
**అడిషనల్ కలెక్టర్ పాండు**

**సంగారెడ్డి, అక్టోబర్ 7:-వుదయం**



గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించే పీసీపీఎన్డీటీ (PCPNDT) చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అడిషనల్ కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, రికార్డుల నిర్వహణ, చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సమీక్షించారు.
ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ సమయంలో అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హతలు, అవసరమైన అనుమతులు కలిగి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఏ స్కానింగ్ కేంద్రంలోనైనా గర్భిణీ స్త్రీలకు నిర్వహించే స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడా, మగా అనే లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లు గుర్తిస్తే పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాల అనుమతులను రద్దు చేయడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజ్ చేసే చర్యలు కూడా చేపట్టాలని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల్లో స్కానింగ్‌కు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు, రిజిస్టర్లు తదితరాలను నిబంధనల ప్రకారం సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.
లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలను ప్రోత్సహించే వారితో పాటు, వాటికి సహకరించే వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని ఆయన తెలిపారు.
పీసీపీఎన్డీటీ చట్టంలోని నిబంధనలు, లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కలిగే అనర్థాలు, భ్రూణ హత్యల నివారణపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షల నివారణ, పీసీపీఎన్డీటీ చట్టం సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.
**ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పలు సూచనలు చేసారు.**
ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి, డీసీహెచ్ఎస్ శ్రీధర్ కుమార్ , జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు డా. లక్ష్మి శైలజ, డా. శశికల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అడ్వకెట్ శైలజ ,డా. రాజు గౌడ్,సంబంధిత వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ఘరానా మోసం

**రూ.4 కోట్లతో సాయి నగర్ సలీమ్ పరార్ అధిక వడ్డీ ఆశ. . అచ్చంపేటలో వరుస మోసాలు**

**అచ్చంపేట అక్టోబర్ 07**
**( వుదయం ప్రతినిధి )**

అధిక వడ్డీ ఇస్తానంటూ పలువురి నుంచి భారీగా అప్పులు తీసుకున్న ఓ వ్యక్తి రెండు రోజులుగా కనిపించకుండా పోవడంతో అచ్చంపేట పట్టణంలో కలకలం రేగింది.
సుమారు రూ.4 కోట్ల వరకు అప్పులు తీసుకుని సలీం కనిపించకుండా పోయినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అచ్చంపేట పట్టణంలోని సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న సలీం పలువురి వద్ద నుంచి అప్పులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. కొందరికి నూటికి రూ.6 చొప్పున వడ్డీ ఇస్తానని, మరికొందరికి అంతకంటే అధిక వడ్డీ ఇస్తానంటూ ఆశ చూపి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.గత రెండు రోజులుగా సలీం కనిపించకపోవడంతో తాము మోసపోయామని భావించిన బాధితులు ఆయన ఇంటి వద్దకు చేరుకుని లబోదిబోమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని పోలీసులను కోరారు.
ఆ మొన్న తన్విత, నిన్న వీవీఐపీ, నేడు అధిక వడ్డీల సంఘటన
అచ్చంపేటలో ఇటీవల వరుస మోసాలు జరుగుతున్నాయి. మొదట తన్విత చిట్టీ పేరుతో, తర్వాత వీవీఐపీ చిట్టీ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేశారు. ఇప్పుడు అధిక వడ్డీ పేరుతో అదే తరహా మోసం జరిగింది.
ఈ నేపథ్యంలో డీఎస్పీ పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ మాయమాటలు నమ్మి లక్షలు, కోట్లు పోగొట్టుకోవద్దు, జాగ్రత్త పడకపోతే నష్టపోయేది మీరే అని హెచ్చరించారు.
బ్యాంకులు ఇవ్వలేని వడ్డీని ప్రైవేటు వ్యక్తులు ఇస్తామంటే నమ్మవద్దని సూచించారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత కేసు నమోదు

**తెలకపల్లి అక్టోబర్ 7**
**(వుదయం ప్రతినిధి)**



తెలకపల్లి లో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రామగిరి వద్ద గల దుందుభి నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సమాచారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన టిప్పర్ ను జరిమానా నిమి త్తం తాసిల్దార్ వద్దకు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.

# నిధులొక్కటే కాదు...నాణ్యతా ఉండాలి!

**ప్రజాధనంలో ప్రతి పైసాకీ లెక్క తేలాల్సిందే!**
**ఫార్మ్‌పాండ్ల తనిఖీలో అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు విస్పష్ట హెచ్చరిక**

**కేటీ దొడ్డి అక్టోబర్ 07**
**(వుదయం బ్యూరో)**



"ప్రభుత్వ సొమ్ము ఉచితం కాదు... ప్రతి రూపాయికీ పక్కా జవాబుదారీతనం ఉండాల్సిందే! నిధులు బొక్కేసి కాగితాల్లో లెక్కలు చూపిస్తే ఉపేక్షించేది లేదు" అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.నర్సింగ్‌రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీ దొడ్డి మండలంలోని వెంటపురం, పాతపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ కింద చేపడుతున్న ఫార్మ్‌పాండ్ (పంట కుంటల) పనులను ఆయన బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. కొలతలు, నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించి, మస్టర్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నాణ్యత తేలితే నిర్దాక్షిణ్య చర్యలు పంట కుంటలు కేవలం కూలీల పనికోసం తవ్వే గోతులు కావని, రైతులకు శాశ్వత ప్రాణాధారాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. నీటి నిల్వకు ఉపయోగ పడేలా శాస్త్రీయంగా తవ్వాలని, కొలతల్లో తేడాలు వచ్చినా, నాణ్యత లోపించినా బాధ్యులైన అధికారుల మెడలుంచడం ఖాయమని హెచ్చరించారు. రికార్డుల్లో మాయాజాలం చెల్లదు! భూమిపై జరిగిన పనికి, రికార్డుల్లో రాసిన కొలతలకు ఏమాత్రం తేడా ఉన్నా కఠిన చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. మస్టర్లు,ఎం బుక్ కొలతల్లో రూపాయి తేడా వచ్చినా సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదని, ప్రజాధనంతో చెలగాటమాడితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 7,**
**(వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపోలో ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డిపోలోని వివిధ సెక్షన్ల ఉద్యోగులను కలిసి బాణం గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని తెలిపారు.ఉద్యోగుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల నియామకాలు చేపడతామని వెల్లడించారు. మహబూబ్‌నగర్ రీజియన్ అధ్యక్షుడు వి.ఎస్. నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిపో చైర్మన్ పరుశురాం, అధ్యక్షుడు బాబురావు, కార్యదర్శి పెంటయ్యతో పాటు పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దసరా వేడుకలకు మినీ ట్యాంక్‌బండ్ ముస్తాబు



**పరిశుభ్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ***

**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 7,**
**(వుదయం ప్రతినిధి):**

దసరా పండుగను పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ట్యాంక్‌బండ్‌కు వచ్చే అవకాశం ఉండటంతో పరిసరాలను శుభ్రం చేసి, పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేశారు. ఏర్పాట్లను ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీగల సునేంద్ర కుమార్, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు పడిగే శంకర్, శ్రీనివాసులు పరిశీలించారు. ట్యాంక్‌బండ్ పరిసరాలు, ప్రజలు సంచరించే ప్రాంతాలు, రహదారుల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించారు. దసరా పండుగను ప్రశాంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పండుగ రోజుల్లో ట్యాంక్‌బండ్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. దసరా పండుగ సందర్భంగా మినీ ట్యాంక్‌బండ్ సందడి వాతావరణాన్ని సంతరించుకోనుంది.

# నష్టపరిహారం అందని రైతులకు న్యాయం చేస్తాం

**దౌలాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ఆర్డీఓ అనిత**
**రైతుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన.. సమగ్ర నివేదిక ప్రభుత్వానికి***

**తాండూరు అక్టోబర్ 7**
**వుదయం ప్రతినిధి**



యాలాల మండలం దౌలాపూర్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 73లో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం గతంలో భూములు తీసుకున్న రైతుల్లో కొంతమందికి నష్టపరిహారం అందలేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో తాండూరు ఆర్డీఓ అనిత బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భూములు కోల్పోయిన రైతుల్లో కొంతమందికి నష్టపరిహారం అందలేదని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల ప్రెస్‌మీట్లు నిర్వహించడంతో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో సమస్యను పరిశీలించేందుకు ఆర్డీఓ అనిత దౌలాపూర్‌లోని ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని సందర్శించారు. ప్రస్తుతం అక్కడ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీఓ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నష్టపరిహారం అందని రైతుల వివరాలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నష్టపరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత రికార్డులను సైతం పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాలాల తహసీల్దార్ గాయత్రి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యుబుగ్గప్ప, ఎంఆర్‌పీఎస్ నాయకుడు మహేందర్, రైతులు వెంకటయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయానికి... 'సహకార' బాట"



**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 7,**
**(వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS) ఆధ్వర్యంలో FPO ద్వారా నాగనూల్‌లో నిర్వహిస్తున్న గొర్రెల పెంపకం యూనిట్, పెట్రోల్ బంక్‌ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా సహకార అధికారి రఘునాథ్‌రావు బుధవారం సందర్శించారు. గొర్రెల పెంపకం యూనిట్‌లో మౌలిక వసతులు, మేత, సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలను పరిశీలించారు. రైతులు, సంఘ సభ్యులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించేలా యూనిట్‌ను నిర్వహిస్తున్న తీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వనపట్ల శివారులో నిర్మిస్తున్న పీఏసీఎస్ పెట్రోల్ బంక్‌ను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాల్లో ఆదాయ అవకాశాలను పెంచడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. PACSలను మరింత బలోపేతం చేసి రైతులకు విస్తృత సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో PACS సీఈవో పొన్నమి నరేష్, FPO ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై రాజకీయ పార్టీలతో సమీక్ష కలెక్టర్ హేమంత్ పాటిల్

**నాగర్ కర్నూల్, అక్టోబరు 7**
**(వుదయం బ్యూరో):**



జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతి వివరాలను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు.
కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1,15,824 నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు 1,15,494 విచారణలు పూర్తయ్యాయని తెలిపారు. 323 కేసుల్లో విచారణ గడువు ముగిసిందని, 7 కేసులకు రీషెడ్యూల్ గడువు ముగిసిందన్నారు.
డీఈవో స్థాయిలో 1,036 కేసులు పెండింగ్ లో ఉండగా, 6,904 కేసులు వెరిఫై చేశామని, మరో 5 కేసులు వెరిఫై చేయాల్సి ఉందన్నారు.
నియోజకవర్గాల వారీగా: నాగర్ కర్నూల్ లో 43,569, అచ్చంపేటలో 39,594, కొల్లాపూర్ లో 32,687 నోటీసులు జారీ చేశామన్నారు.
మొత్తం 509 కేసులు ఫైనల్ కు అనర్హమైనవిగా గుర్తించగా, 1,06,793 కేసులు విచారణ అనంతరం ఫైనల్ కు పార్క్ చేశామని, 3,862 కేసులు విచారణ లేకుండానే ఫైనల్ కు పార్క్ చేశామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, డీటీ కల్పన, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండీ హబీబ్, హుస్సేన్, బాలకృష్ణ, హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితోనే రైతులకు మేలు: కోదండరామిరెడ్డి




**సిద్దిపేట, అక్టోబర్ 7**
**(వుదయం బ్యూరో)**

రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం,వారి ఆదాయాన్ని పెంచేందుకు పండ్లతోటలు, కూరగాయల సాగును ప్రోత్సహిస్తోందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఏ. కోదండరామిరెడ్డి తెలిపారు. బుధవారం సిద్దిపేటలో వ్యవసాయ శాఖ, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన రైతు మేళాను జిల్లా కలెక్టర్ కే. హైమావతితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ మెట్ట పంటలు సాగు చేయాలని సూచించారు. దళారులు లేని మార్కెట్లను బలోపేతం చేస్తామని, శాస్త్రవేత్తలు రైతులకు మేలైన పంటలను సూచించాలని ఆదేశించారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, ఈ యాసంగిలో వరి వేయకుండా మక్కలు, జొన్నలు, శనగలు పండించాలని, పంటకుంటలు తవ్వుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు



**విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి**
**ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, అక్టోబర్ 7:-వుదయం**

అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి ఎస్ఐఆర్ 2026 ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ ,
నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలు, వివరాలను సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందిన పత్రాలు, వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి ప్రక్రియలో పొందు
పరుస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో అర్హత కలిగిన ఓటర్లు ఉంటే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలను సమర్పించేలా బూత్ లెవల్ ఏజెంట్లు వారికి సహకరించే విధంగా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని పొలిటికల్ పార్టీల ప్రతినిధులను కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కష్టపడితేనే వికసిత్ భారత్ సాధ్యం

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్**

**నాగర్ కర్నూల్, అక్టోబరు 7**
**(వుదయం బ్యూరో):**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ కలలు కన్న వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే భారతీయ జనతా పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కష్టపడి పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేయడమే ఆయన ఆశయం, లక్ష్యమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సభకు సేవా సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ పంజాగుల్ల నాగేందర్ గౌడ్ అధ్యక్షత వహించారు.జిల్లా అధ్యక్షుడు వేముల నరేంద్ర రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ గొప్ప దార్శనికుడని, 2014కు ముందు ప్రాంతీయ పార్టీలతో దేశం అస్థిరంగా ఉండేదని, మోదీ ప్రధాని అయిన తర్వాత దారిద్ర్య రేఖ నుంచి ప్రజలను పైకి తెచ్చి దేశాన్ని స్థిరత్వంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత, కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జ్ KVLN రాజు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు కట్ట సుధాకర్ రెడ్డి, సేవా సంకల్ప కో కన్వీనర్ జానకి, జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, నరేష్ చారి, పోల్దాస్ రాము, శ్రీనివాస్, వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, తెలకపల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, తాడూరు మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సింగారం ప్రభుత్వ పాఠశాలలో షూ, సాక్సుల పంపిణీ



**అచ్చంపేట అక్టోబర్ 7**
**(వుదయంప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ, టై, సాక్సులు అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా సింగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జర్పుల శివ నాయక్,గ్రామస్తులు పానుగంటి తిరుపతయ్య, కోట్ల సత్తమయ్య, పత్యా నాయక్, కొండమోని తిరుపతమ్మ, కరీం పోలుమూరి బక్కయ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు షూ, సాక్సులు అందజేశారు.
విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని సూచించారు.

# దోబీ ఘాట్ లను వినియోగంలోకి తేవాలి ఏఐటీయూసీ

**తాడూరు, అక్టోబరు 7**
**(వుదయం ప్రతినిధి):**



తాడూరు మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం వద్ద రజకుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన దోబీ ఘాట్ లను వెంటనే వినియోగంలోకి తేవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో రజకులకు ఇబ్బందులు కలగకుండా దోబీ ఘాట్ లను నిర్మించినా పూర్తయిన తర్వాత కూడా ప్రారంభించకుండా వదిలేశారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రజకులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తేవాలని కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలంలోని నారాయణగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో అరుణ కంటి ఆసుపత్రి, సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలను అందించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వైద్యులు గుర్తించి, వారికి ఆపరేషన్ చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. .ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకట్, పంచాయతీ కార్యదర్శి, అరుణ కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు సూరమ్మ జ్ఞాపకార్థం అన్నదానం

**మునగాల, అక్టోబర్ 7**



కొల్లు సూరమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూరమ్మను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సూరమ్మ కుమారులు కొల్లు ప్రసాద్, కొల్లు కోటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్‌తో పాటు కొల్లు విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, ధనలక్ష్మి, ధాక్షయణి, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.సూరమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**



మునగాల మండలం సీతానగరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కస్తాల కోటయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కస్తాల కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం కానుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు, గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సొంతింటి కల నెరవేరే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, గ్రామ సర్పంచ్ బదావత్ వీరయ్య, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పీసీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**జన్నారం, అక్టోబర్ 7 (వుదయం విలేఖరి)**



జన్నారం మండలం పోనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెరుకుగూడకు చెందిన మంత్రి లక్ష్మణ్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న పూర్ణ చందర్ రావు ఫౌండేషన్ ప్రతినిధులు వారి కుటుంబాన్ని పరామర్శించారు .ఈ సందర్భంగా పూర్ణ చందర్ రావు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున లక్ష్మణ్ ఇంటికి వెళ్లి వారి భార్యను, ఇద్దరు కుమార్తెలను పరామర్శించి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం కుటుంబానికి అండగా నిలుస్తూ ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు నోముల రాజ్ కుమార్ , కొత్త శ్రీనివాస్ , బాధవత్ సాయి కిరణ్ తదితరులు ఉన్నారు

# జన్నారం అటవీ డివిజన్ లో ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

**జన్నారం, అక్టోబర్ 7(వుదయం విలేకరి)**



జన్నారం అటవీ డివిజన్ లోని తాళ్ల పేట, జన్నారం, ఇందనపల్లి రేంజ్ లలో ఆయా రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో అటవీ వన్యప్రాణుల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా తాళ్ల పేట అటవీ రేంజ్ పరిధిలో ఎఫ్ఆర్ఓ వికాస్ ఆధ్వర్యంలో ఒక కిలోమీటర్ పరుగు పందెం ను తపలాపూర్ చెక్పోస్ట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ పరుగులో పాల్గొని గెలుపు పొందిన పలువురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అలాగే జన్నారం అటవీ రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ ఆధ్వర్యంలో పలు ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులతో స్థానిక రేంజ్ నుండి బస్టాండ్ వరకు వన్యప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందనపల్లి జెడ్పిఎస్ విద్యార్థులకు అడవి వన్యప్రాణుల రక్షణ పైసల అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో తాళ్లపేట డిఆర్ఓ సాగరిక, జన్నారం డిఆర్ఓ మమత, హెటికోస్ ప్రతినిధి వెంకట్, ఎఫ్ఎస్ఓలు అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు పకడ్బందీ ప్రణాళిక



**ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో చర్యలు**
**హోల్డింగ్, పార్కింగ్ ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవాలి**
**అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఇసుక రవాణా కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఇసుక రవాణా, వాహనాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ప్రాంతాలు, అక్రమ ఇసుక రవాణా తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఇసుక వాహనాల రాకపోకలు అధికంగా ఉన్న మణుగూరు, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు ప్రాంతాల్లో రహదారుల సామర్థ్యం, ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాహనాల రాకపోకలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో లారీలు రహదారులపైకి రాకుండా అవసరానికి అనుగుణంగా దశలవారీగా వాహనాలను పంపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.మణుగూరు, రామాంజవరం ప్రాంతాల్లో అవసరమైన హోల్డింగ్, పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. చర్ల నుంచి భద్రాచలం మార్గంలో భారీ వాహనాల రాకపోకల వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాచలం రహదారి మరమ్మతుల నాణ్యతను తక్షణమే పరిశీలించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.బూర్గంపాడు పరిధిలోని గొల్లగూడెం, సారపాక వంతెన, తాళ్లగూడెం, ఉప్పాక, పినపాక పట్టినగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక రవాణా కారణంగా ఏర్పడుతున్న సమస్యలను గుర్తించి ప్రత్యామ్నాయ పార్కింగ్, హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఇసుక వాహనాల నియంత్రణకు ముందస్తు ప్రణాళికజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఇసుక రవాణా పెరిగే ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా అదనపు ట్రాఫిక్ మార్షల్‌స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. మణుగూరు, చర్ల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టీజీఎండీసీ అధికారులతో సమన్వయం చేసుకుని వాహనాల సాఫీ రాకపోకలకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒకేసారి అధిక సంఖ్యలో వాహనాలు వచ్చినప్పుడు వాటిని నియంత్రించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాలోకి అక్రమంగా ఇసుక రవాణా జరిగే అవకాశాలను అరికట్టేందుకు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు. సీజ్ చేసిన ఇసుకను అక్కడే నిల్వ ఉంచకుండా తదుపరి చర్యల కోసం తరలించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలు, జేసీబీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని ఆదేశించారు.సమన్వయంతో నిరంతర పర్యవేక్షణఇసుక రవాణా, ట్రాఫిక్ నిర్వహణ, అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో పోలీసు, రెవెన్యూ, టీజీఎండీసీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు .ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్వో పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏడీ మైన్స్ దినేష్, జిల్లా రవాణా శాఖ అధికారి భూషిత్ రెడ్డి, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

**పరీక్షల నిర్వహణలో పకడ్బందీ చర్యలు చేపట్టాలి: కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ములకలపల్లి మండలం మూకమామిడి ఏకలవ్య పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిని సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును గమనించారు. విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించడంతో పాటు ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పరీక్షల సమయంలో చేపడుతున్న చర్యలు, పరీక్షల నిర్వహణ విధానంపై ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.హైదరాబాద్ ప్రాంత పరిధిలోని ఏకలవ్య పాఠశాలలకు ఒకే ప్రశ్నపత్రాన్ని రూపొందించి పంపిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టిఅనంతరం పాఠశాలలోని వైద్య గదిని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న మందులు, విద్యార్థులకు అందించిన వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన మందులు, ప్రాథమిక వైద్య సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆహార నాణ్యతపై కలెక్టర్ ఆరాపాఠశాల వంటశాలను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. వంటకు వినియోగిస్తున్న కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కూరగాయలను నేలపై ఉంచడాన్ని గమనించిన ఆయన, అలా ఉంచడం వల్ల పురుగులు, క్రిమికీటకాలు చేరి ఆహారం కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలను ర్యాకులు, బండలపై సురక్షితంగా నిల్వ చేయాలని ఆదేశించారు.వంటశాలలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగి, నాణ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. వంటశాలను ప్రతిరోజూ శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను క్రమబద్ధంగా నిల్వ చేయాలిస్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఇతర సామగ్రిని క్రమబద్ధంగా నిల్వ చేయాలని సూచించారు. ఆహార పదార్థాలను నేలపై ఉంచకుండా ర్యాకులు, బండలపై భద్రపరచాలని, అవసరమైన వస్తువులను మూత ఉన్న డబ్బాలు, పాత్రల్లో నిల్వ చేయాలని ఆదేశించారు. పాఠశాల వంటశాల, స్టోర్ రూమ్‌తో పాటు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.చికెన్ కూర నాణ్యత పరిశీలనఆ రోజు మెనూలో భాగంగా విద్యార్థులకు తయారు చేస్తున్న చికెన్ కూరను కూడా కలెక్టర్ పరిశీలించారు. చికెన్ ఎంత పరిమాణంలో వినియోగిస్తున్నారని, ఒక్కో విద్యార్థికి ఎంత పరిమాణంలో అందిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 80 కిలోల చికెన్‌ను వంటకు వినియోగిస్తున్నామని, ఒక్కో విద్యార్థికి సుమారు 120గ్రాముల చొప్పున అందిస్తున్నామని సిబ్బంది వివరించారు. వంట అనంతరం ఆహార నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు సమయానికి నాణ్యమైన భోజనం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైన వైద్య సదుపాయాలు అందేలా పాఠశాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాలు, వంటశాల, నిల్వ గదులను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ములకలపల్లి తహసీల్దార్ స్వాతి బిందుతో పాటు సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు మాఫియాపై యువత సమరభేరి!

**మత్తుకు 'నో'.. చైతన్యానికి 'ఎస్'**
**నషా ముక్త్ భారత్‌లో భాగంగా గద్వాలలో జిల్లా స్థాయి సాంస్కృతిక సమరం**
**స్కిట్‌లు.. పాటలు.. నృత్యాలతో మత్తు వ్యతిరేక సందేశం | కళాశాలల విద్యార్థులకు పిలుపు**

**గద్వాల, అక్టోబర్ 07 (వుదయం బ్యూరో)**

మత్తు పదార్థాల ఉచ్చులో చిక్కుకుంటున్న యువతను అప్రమత్తం చేసి.. మత్తు మహమ్మారిపై సామాజిక సమరానికి సిద్ధం చేయాలనే సంకల్పంతో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలకు గద్వాల వేదిక కానుంది. మత్తుకు బానిస కావొద్దు.. జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అనే బలమైన సందేశాన్ని కళల ద్వారా యువతలోకి తీసుకెళ్లనున్నారు. ఎంఏఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గద్వాలలో అక్టోబర్ 9న నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొననున్నారు. కళలే ఆయుధాలు.. చైతన్యమే లక్ష్యం మత్తు పదార్థాల దుష్ప్రభావాలను కళ్లకు కట్టేలా విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా సందేశాన్ని అందించనున్నారు. స్కిట్‌లు, పాటలు, నృత్య ప్రదర్శనలు తదితర సాంస్కృతిక పోటీలతో యువతలో మత్తు వ్యతిరేక చైతన్యాన్ని రగిలించనున్నారు.మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సామాజిక విలువలను తీవ్రంగా దెబ్బ తీస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యువతను మత్తుకు దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తు చేయనున్నారు. యువతకు బహిరంగ పిలుపు జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి



– ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా మత్తు వ్యతిరేక ఉద్యమంలో యువతను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.కార్యక్రమ వివరాలు తేదీ: 09102026సమయం: ఉదయం 10:00 గంటల నుంచివేదిక: ఎంఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గద్వాల స్థలం: సెమినార్ హాల్సంప్రదింపులకు: కె.భాస్కర్ ఎంఏ ఎల్ డి – ఆచార్య షేక్ కలందర్ భాషా ప్రిన్సిపాల్ ఎంఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గద్వాల□ 7702790172

# బిలాల్‌పూర్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

**వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై సమీక్ష**
**జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై ఆరా**
**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశం**

**కోహీర్, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మండల పరిధిలోని బిలాల్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సీతారామరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పీహెచ్‌సీలోని ఓపీ సేవలు, ల్యాబొరేటరీ, ఫార్మసీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు. అలాగే వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన ప్రగతి, కార్యక్రమాల అమలు తీరుపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పీహెచ్‌సీలో కొనసాగుతున్న చిన్నపాటి మరమ్మతు పనులను కూడా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులు, కార్యక్రమాల అమలు, వైద్య సేవలపై పలు అంశాలను సమీక్షించిన ఆయన.. నిరంతర పర్యవేక్షణతో విధులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ తనిఖీలో బిలాల్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దివ్యజ్యోతి, చూడు సిహెచ్ఓ రవికుమార్, మొగులయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి ఎన్. నరసింహ, సూపర్‌వైజర్ రాజమణి, ల్యాబ్ టెక్నీషియన్ సోనాబాయి, నిరంజన్, విశాల, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# బుస్సవారి డోలనారోహణలో కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట అక్టోబర్ 07 (వు ద మం):**

సంగారెడ్డి పట్టణంలోని ఆధ్యా బ్యాంక్వెట్ హాల్‌లో బుస్స కుటుంబ సభ్యులు నిర్వహించిన లిటిల్ ప్రిన్సెస్ శ్రావిక డోలనారోహణ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.శ్రీమతి భావన-సాయి కుమార్ దంపతుల చిన్నారి శ్రావిక డోలనారోహణ వేడుక సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై చిన్నారిని డోలలో అధిష్ఠింపజేసి నామకరణంచేశారు. ఈ సందర్భంగా చిన్నారి శ్రావికకు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆశీర్వాదాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి శ్రావికను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. చిన్నారి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పెరిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి చిన్నారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. డోలనారోహణ కార్యక్రమానికి హాజరైన పులిమామిడి రాజును బుస్స కుటుంబ సభ్యులు, బంధువులు ఆత్మీయంగా స్వాగతించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది.ఈ వేడుకలో పులిమామిడి రాజు వారి మిత్రులు జనార్ధన్, రాజేష్, బస్వరాజ్, వినోద్, పవన్, భువన్, సోమ శంకర్ తదితరులు పాల్గొని చిన్నారి శ్రావికకు శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు అందించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సమక్షంలో డోలనారోహణ వేడుకను ఘనంగా నిర్వహించడంతో కార్యక్రమం సందడిగా సాగింది.
ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు భావన-సాయి కుమార్ దంపతులు కార్యక్రమానికి హాజరై తమ చిన్నారిని ఆశీర్వదించిన పులిమామిడి రాజుతో పాటు బంధుమిత్రులు, ఆత్మీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దసరా సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించరాదు

**నిబంధనలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు**
**మండల విద్యాధికారి బి. రాములు**

**ఐజ, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



దసరా సెలవుల సమయంలో ప్రైవేట్ పాఠశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించరాదని ఐజ మండల విద్యాధికారి బి. రాములు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఐజ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి బి. రాములు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల సమయంలో పాఠశాలలను నిర్వహించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ ఆదేశాలు, విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించి సెలవుల్లో పాఠశాలలను నిర్వహించే యాజమాన్యాల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తామని తెలిపారు.దసరా సెలవులను సద్వినియోగం చేసుకుని పాఠశాలలకు సంబంధించిన పనితీరు స్థాయి సూచిక, పాఠశాల విద్యార్థుల సమగ్ర సమాచార నమోదు వ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న పనులు, విద్యార్థుల వివరాల నవీకరణ తదితర పనులను పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత పనులను సకాలంలో పూర్తి చేసి జిల్లాలో ఐజ మండలాన్ని ముందంజలో నిలిపేందుకు ప్రతి పాఠశాల యాజమాన్యం సహకరించాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధనలను ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పనిసరిగా పాటించాలని మండల విద్యాధికారి సూచించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సమాచార నిర్వహణ సమన్వయకర్త ఆర్. ఉదయ్ కిరణ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్‌కు వెళ్తూ తట్టు తగిలి ఆకస్మికంగా జీడిపల్లి కిషన్ మృతి

**అక్బర్ పేట భూంపల్లి అక్టోబర్ 07 ( వుదయం ప్రతినిధి )**

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలో తీవ్ర విషాదం నెలకొంది. నగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ దళిత నాయకుడు జీడిపల్లి కిషన్ బుధవారం తెల్లవారుజామున వాకింగ్ చేస్తుండగా తట్టు తగిలి ఆకస్మికంగా మృతి చెందారు.రోజువారీ నిత్యకృత్యాల్లో భాగంగా ఆయన ఉదయం వాకింగ్ చేస్తుండగా,తట్టు తలిగి ఒక్కసారిగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. స్థానికులు గమనించేలోపే ఆయన ప్రాణాలు విడిచారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీడిపల్లి కిషన్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకంగా పనిచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ప్రతి ఆందోళనలోనూ ముందు వరుసలో నిలిచారు. ఉద్యమ సమయంలో అప్పటి ప్రభుత్వాల అణిచివేతను ఎదిరించి, అరెస్టై జైలు జీవితం కూడా గడిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా, దళిత సామాజిక వర్గ హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఆయనకు



ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది.

# పర్షపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు



**గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం**
**ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ ప్రత్యేక దృష్టి**
**సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి**
**కార్యకర్తల సమన్వయంతో పార్టీ కార్యక్రమాల విస్తృతికి ప్రణాళిక**

**కోహీర్, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**

కోహీర్ మండల పరిధిలోని పర్షపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. కవేలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీ. సువర్ణ మల్లన్న పాటిల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.నూతన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సిహెచ్. ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. వైస్ ప్రెసిడెంట్‌గా సి. నాగరాజు ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీలుగా నర్సింహులు, హెచ్. నర్సింహులు నియమితులయ్యారు. సెక్రటరీలుగా సి. నర్సింహులు, ఎం. లక్ష్మినారాయణ బాధ్యతలు చేపట్టారు.కమిటీ సభ్యులుగా డి. సంగీత, ఎం.డి. షమీమ్ బేగం, ఎన్. మోహన్, కె. తుకారాం, ఎం. ఆనందంలను నియమించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామంలోని ప్రతి ప్రాంతానికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. ప్రతి కార్యకర్తకు సముచిత బాధ్యతలు అప్పగించి పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో , సర్పంచులు అశోక్, నజియా లాయక్, చౌహన్ రమేష్, కవేలి కృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# ఐటిఐ విద్యార్థులకు డిజిటల్ అరెస్టుపై అవగాహన



**జన్నారం, అక్టోబర్ 7 (వుదయం విలేఖరి)**

జన్నారం ఐటిఐ కళాశాల విద్యార్థులకు బుధవారం రోజున మద్యాహ్నం జన్నారం ఎస్సై జి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సైబర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ... ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు,డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఓటీపీ, ఏటీఎం పిన్, సీవీవీ, యూపీఐ పిన్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు.తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులను నిర్ధారణ లేకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు,,కళాశాల సిబ్బంది,, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజలపై రూ.5,400 కోట్ల విద్యుత్ భారం మోపొద్దు



**ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధ్వజం**

**కోదాడ అక్టోబర్ 7(వుదయం)**

ఈఆర్సీ (ERC) ద్వారా ట్రూఅప్ పేరుతో సుమారు రూ.5,400 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. కోదాడలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో రైతులు కరువు, విద్యుత్ కోతలు, యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, పంటలను కాపాడుకునేందుకు డీజిల్‌పై వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లు వసూలు చేయడం సరికాదన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే ప్రభుత్వం దుబారా ఖర్చులకు పాల్పడుతోందని విమర్శించారు. గురుకుల విద్యార్థులకు పౌష్టికాహారం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాన్ని మోపే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమాధానం చెప్పాలని మల్లయ్య యాదవ్ కోరారు.

# విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పైర్లు



**కోదాడ సబ్‌స్టేషన్ ముట్టడి.. అఖిలపక్ష రైతు సంఘాల ధర్నా**

**కోదాడ అక్టోబర్ 7(వుదయం)**

విద్యుత్ కోతలతో పంటలకు నీరందక వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆగ్రహిస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కోదాడ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతులు ట్రాక్టర్లను సబ్‌స్టేషన్ వద్ద అడ్డుగా నిలిపి అధికారులను నిలదీశారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ.. ఎడాపెడా విద్యుత్ కోతలతో చేతికొచ్చిన వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతల కారణంగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో రైతులు కమతం వెంకటరావు, కుటుంబరావు, సైదయ్య, సామినేని సుబ్బారావు, సతీష్, నగేష్, కనగాల పూర్ణ, కొండయ్య, నాగుల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలం నారాయణగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో అరుణ కంటి ఆసుపత్రి, సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలను అందించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వైద్యులు గుర్తించి, వారికి ఆపరేషన్ చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు .ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకట్ ,పంచాయతీ కార్యదర్శి, అరుణ కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలం సీతానగరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాసర్ల కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం కానుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు, గ్రామస్థులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సొంతింటి కల నెరవేరే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీవో నరేష్, గ్రామ సర్పంచ్ బదావత్ వీరయ్య, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలుగా జియో సిగ్నల్ బంద్..




**చేతిలో డబ్బుల్లేక డిజిటల్ పేమెంట్లు చేయలేక ఇబ్బందులు.**
**టవర్ స్థలం గడువు ముగిసిందని సిగ్నల్ నిలిపివేయడం నిజమేనా?**
**విచారణకు డిమాండ్**

**చర్ల, అక్టోబర్ 7:(వుదయం ప్రతినిధి)**

మండలంలో జియో మొబైల్ నెట్‌వర్క్ వినియోగదారులు గత రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 48 గంటలుగా పలు ప్రాంతాల్లో జియో సిగ్నల్ పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో ఫోన్ కాల్స్, ఇంటర్నెట్, డిజిటల్ పేమెంట్లు నిలిచిపోయాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపార సంస్థల్లో ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపులపై ప్రజలు ఆధారపడుతున్నారు. అయితే జియో నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో డిజిటల్ పేమెంట్ చేయలేక, చేతిలో నగదు లేక ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు చెబుతున్నారు. డబ్బులు చెల్లించేందుకు వెళ్లి నెట్‌వర్క్ లేకపోవడంతో వ్యాపారుల ఎదుట ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. టవర్ స్థలం సమస్యే కారణమా?వినియోగదారుల ఆరోపణల ప్రకారం.. స్థానికంగా ఉన్న జియో టవర్‌కు సంబంధించిన స్థల అగ్రిమెంట్ గడువు ముగిసిందని, స్థల యజమానితో ఒప్పందం పునరుద్ధరణ విషయంలో సమస్య ఏర్పడటంతో టవర్ వద్ద మరమ్మతుల కోసం సిబ్బందిని లోపలికి అనుమతించలేదని, దీంతో నెట్‌వర్క్ సేవలకు అంతరాయం ఏర్పడిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కారణం అధికారికంగా జియో సంస్థ ధృవీకరించాల్సి ఉంది. ఒకవైపు గడువు ముగిసే రీఛార్జ్‌ల పై వినియోగదారులకు ముందుగానే సందేశాలు పంపే సంస్థ.. టవర్ స్థలం అగ్రిమెంట్ గడువు ముగియబోతున్న విషయం ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.సౌకర్యాలు కల్పించకపోతే ఎలా?కొత్త వినియోగదారులను చేర్చుకునే సమయంలో చూపించే శ్రద్ధ, ఇప్పటికే సేవలు వినియోగిస్తున్న కస్టమర్లకు నిరంతర నెట్‌వర్క్ అందించడంలోనూ ఉండాలని ప్రజలు కోరుతున్నారు. సమస్య తాత్కాలికమైతే ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు ."నెట్‌వర్క్ ఉండదని ముందే చెబితే అవసరాన్ని బట్టి మరో నెట్‌వర్క్‌కు మారే అవకాశం ఉంటుంది. కానీ రీఛార్జ్ చేసుకున్న తర్వాత సేవలు అందకపోతే మా పరిస్థితి ఏమిటి?" అని పలువురు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.చర్యలు తీసుకోవచ్చా ?సేవలు అందకపోతే వినియోగదారులు ముందుగా జియో కస్టమర్ కేర్‌లో ఫిర్యాదు చేసి ఫిర్యాదు నంబర్‌ను భద్రపరుచుకోవచ్చు. సమస్య పరిష్కారం కాకపోతే జియో గ్రీవెన్స్/అప్పీల్ విధానం ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. టెలికాం సేవలపై సంబంధిత నిబంధనల ప్రకారం ట్రాయ్ సూచించిన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను కూడా వినియోగదారులు ఆశ్రయించవచ్చు. సేవల అంతరాయం, రీఛార్జ్ చేసినప్పటికీ సేవలు అందకపోవడం వంటి అంశాలకు సంబంధించిన ఆధారాలు, ఫిర్యాదు నంబర్లు, రీఛార్జ్ వివరాలు భద్రపరుచుకోవడం ఉపయోగకరం.నెట్‌వర్క్ అంతరాయానికి అసలు కారణాన్ని జియో యాజమాన్యం, స్థానిక డిస్ట్రిబ్యూటర్ వెంటనే వెల్లడించి, సేవలను పునరుద్ధరించడంతో పాటు వినియోగదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే వినియోగదారుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# అనారోగ్యంతో బిజెపి నాయకులు పానుగంటి కృష్ణయ్య మృతి

**నివాళులర్పించిన కల్లూరు మండల బిజెపి అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ**

**కల్లూరు, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి)**



పుర పరిధి పుల్లయ్య బంజరు రోడ్డు ఎల్లంకి ఎస్టేట్లో నివాసం ఉంటున్న బిజెపి పార్టీ నాయకులు పానుగంటి కృష్ణయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లో గల నిమ్స్ హాస్పిటల్ లో మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య రమాదేవి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న మండల బిజెపి పార్టీ నాయకులు తన నివాస గృహానికి వెళ్లి పానుగంటి కృష్ణయ్య భౌతిక కాయాన్ని సందర్శించి ఆయన భౌతికకాయంపై బిజెపి పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న కర్ణాటక తమిళనాడు బిజెపి పార్టీ రాష్ట్ర సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ,మహేందర్ రెడ్డిలు చరవాణి ద్వారా ప్రగాఢ సానుభూతిని సంతపాన్ని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు పసుపులేటి సుబ్బారావు, నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి:



**బిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి గారు**

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమంలో తమ ఆట, పాటలతో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులకు 'తెలంగాణ సాంస్కృతిక సారథి'లో 1000 ఉద్యోగాలు ప్రకటిస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ చేపట్టిన "రిలే నిరాహార దీక్ష"కు డాక్టర్ దాసరి మమతా రెడ్డి గారు పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి మమతా రెడ్డి గారు మాట్లాడుతూ:"తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిరుద్యోగ కళాకారులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, ప్రజలను చైతన్య పరిచారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. కళాకారులు న్యాయమైన డిమాండ్ల కోసం నిరాహార దీక్షలు చేయాల్సి రావడం విచారకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి డిమాండ్లను పరిష్కరించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున కళాకారుల పోరాటానికి అన్నివేళలా అండగా ఉంటాం."
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,కాశీపక వాసు,పల్లె మధు, జక్కుల శ్రీకాంత్, స్వామి వివేక్ పటేల్, ఉద్యమకారులు ఉన్నారు..

# వన్యప్రాణుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**ముత్తారం అక్టోబర్ 07(వుందయం ప్రతినిధి):**






వన్యప్రాణుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) ఎం.వి. నాయక్ అన్నారు. పెద్దపల్లి జిల్లా అటవీ అధికారి ఆదేశాల మేరకు బుధవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో మంథని,పెద్దపల్లి అటవీశాఖ రేంజ్‌ల సిబ్బంది స్థానిక పోలీసుల సహకారంతో సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టిన తనిఖీల్లో రెండు వేట వలలు,20 ఉచ్చులు ,ఒక ఇనుప బోను,రెండు కిలోల బైండింగ్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.వి. నాయక్ మాట్లాడుతూ చెట్లను అక్రమంగా నరికివేయడం,వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని తెలిపారు.అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అక్రమ వేటకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం దర్యాపూర్ తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు,సిబ్బందికి వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవిశ్రీరాంపూర్ బీట్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు.మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి,వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు పి. దేవదాస్, ఎన్. రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, ఫీల్డ్ బయాలజిస్ట్ ఎం. చంద్రకాంత్‌తో పాటు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గా రవికుమార్



**మంథని, అక్టోబర్ 7 వుదయం ప్రతినిధి**

మంథని మండలం విలోచవరం గ్రామంలోని ప్రముఖ పురాతన దేవాలయాలైన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి, శ్రీ రామాలయం, శ్రీ సాయిబాబా ఉమ్మడి ఆలయాల అభివృద్ధి కోసం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దలు, రైతులు, భక్తుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ చైర్మన్ గా కావేటి రవికుమార్, వైస్ చైర్మన్ గా జూనగిరి సుమన్,కార్యవర్గ సభ్యులుగా బీముని రాజమల్లు గౌడ్, పుట్ట సంతోష్, బోగిరి కార్తీక్, కొరవేణి మధుకర్, ఎరుకల సుధాకర్, కొండ దేవేందర్, తోటపెల్లి ప్రశాంత్, గుర్రాల సంతోష్, కౌటం రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, పురాతన ఆలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేశారంటూ యువతి ఆందోళన..

**న్యాయం జరిగే వరకు ఇంటి ఎదుటే బైఠాయింపు..**
**మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి యువతికి న్యాయం జరిగేలా చూడాలి.**
**బాధితురాలికి అరూరి రమేష్ పరామర్శ..**

**వర్ధన్నపేట , అక్టోబర్ 7 ( వుదయం ప్రతినిధి ):**



ప్రేమ పేరుతో తనను మోసం చేశారంటూ ఓ యువతి చేపట్టిన ఆందోళన వర్ధన్నపేటలో చర్చనీయాంశంగా మారింది. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కుమారుడు పాలకుర్తి శ్రీకాంత్‌పై యువతి పలు ఆరోపణలు చేస్తూ, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేస్తూ చైర్మన్ ఇంటి ఎదుట బైఠాయించింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అక్కడికి చేరుకుని యువతిని పరామర్శించారు. ఆమె వాదనను పూర్తిగా విని భరోసా కల్పించారు. బాధిత దళిత యువతికి న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. యువతి ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ వివాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని యువతి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మానవతా దృక్పథంతో ఎమ్మె ఈ కార్యక్ర మున్సిపల్ కౌన్సిలర్స్ గుజ్జ వీర రాఘవ రావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్,తుమ్మల అరుణశ్రీధర్ బానోత్ జ్యోతినవీన్, చిలువేరు రమరాజ శేఖర్, BRS పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్‌లు గుజ్జ గోపాల్ రావు, గుజ్జ సంపత్ రెడ్డి జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, నాయకులు పూజారి రఘు,మిద్దెపాక రవీందర్, జన్ను రాములు,అంగోతు బిక్షపతి బానోత్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ . అజీమ్,మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుకొండ వేణు గోపాల్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, పొనుగోటి చందర్ రావు,తోటకూరి శ్రీధర్, వసంత్ నాయక్,భూక్యా రామన్న నాయక్, బానోత్ రమేష్, సపావత్ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, కొండేటి సంపత్,బక్కతట్ల శ్రీను,గుడ్ల సుభాష్,మారపెల్లి వంశీ, మరుపట్ల వేణు,బాల్లే రమేష్,నక్క రాజు, తరగల విష్ణు, తరగల కిషోర్,శ్రీనాద్, మేరుగు రాజేష్, కొబడేటి నాని, కంజర్ల రాజు, తోట రవి, మేకల శ్రీను, నీరటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్యాచ్‌వర్క్‌తో రహదారులకు కొత్త ఊపిరి..

**ముత్తారం అక్టోబర్ 07(వుందాయం ప్రతినిధి):**

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు,ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి-లక్ష్మణ్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. సిమెంట్ రోడ్లపై ఏర్పడిన గుంతలను ప్యాచ్‌వర్క్ ద్వారా పూడ్చివేయడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో పలు ప్రాంతాల్లో రహదారులపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి అవసరమైన ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేపట్టించారు.దీంతో ప్రజలు, వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయాయని గ్రామస్థులు తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న సర్పంచ్ చిలివేరి జ్యోతి-లక్ష్మణ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనుల అమలులో సహకరించిన గ్రామ పాలకవర్గ సభ్యులను అభినందించారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంలో ఇదే విధంగా ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు.

# రైతుల భూములు లాక్కోవడం సమంజసం కాదు

**బాధిత రైతులకు భూమికి భూమి లేదా నష్టపరిహారం ఇవ్వాలి**
**మాజీ జెడ్పీటీసీ కోలా ఉపేందర్‌రావు**



**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలం ఎస్.ఎం.పేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 97లో సుమారు 40 మంది చిన్న, సన్నకారు రైతులు 10 నుంచి 20 సెంట్ల చొప్పున భూములను సాగు చేసుకుంటూ గత 30 నుంచి 40 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారని మాజీ జెడ్పీటీసీ కోలా ఉపేందర్‌రావు అన్నారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన రైతులు ఆ భూముల్లో మెట్ట పంటలు సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు రైతులు వినతిపత్రం అందించాలని నిర్ణయించుకున్నారని, అయితే తమ సమస్యను చెప్పుకునే అవకాశం కూడా లేకుండా కొంతమంది రైతులను రాత్రి సమయంలో అరెస్టు చేసి నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారని ఆరోపించారు. చిన్న, సన్నకారు రైతులను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు.ఇదేనా ప్రజా పాలన? అని కోలా ఉపేందర్‌రావు ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములపై ఆధారపడి జీవిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడితే వారి కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ఇదే భూములను రైతులకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన పరిస్థితుల్లో ఇప్పుడు వాటిని స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, భూములు కోల్పోతున్న బాధిత రైతులకు భూమికి భూమి లేదా తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సమావేశం

**తొగరు రమేష్**
**మునగాల:**



మునగాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై ఈ నెల 10వ తేదీన ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు మునగాల మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ తెలిపారు.మునగాలలోని ఓం కన్వెన్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మునగాల ఎంఆర్ఓ కార్యాలయం పక్కన, నారాయణగూడ రోడ్డులో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు.సమావేశానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.మునగాల మండలంలోని పార్టీ శ్రేణులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, సంబంధిత బాధ్యులందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.పట్టభద్రులందరి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, నిర్ణీత సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని తొగరు రమేష్ కోరారు.

# పొన్నాల రాములమ్మ మృతికి బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం



**మునగాల:**

పొన్నాల రాములమ్మ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, నారాయణగూడ వాస్తవ్యులు లింగయ్య, లింగంపల్లి నాగబాబు, ఎల్‌పీ రాములు, లింగంపల్లి రాజేష్, ఎస్.కె. జానీ, కూరగాయల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల సీఐగా ప్రతాప లింగం బాధ్యతల స్వీకరణ

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):**



-మునగాల సర్కిల్ పరిధిలో సీఐగా పని చేసిన రామకృష్ణారెడ్డి కోదాడ రూరల్ సీఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మునగాల సీఐగా ప్రతాప లింగం నియమితులయ్యారు.కోదాడ రూరల్ సీఐగా గతంలో కొద్దిరోజులు పనిచేసిన ప్రతాప లింగం అనంతరం ఐజీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు. తాజాగా ఐజీ కార్యాలయం నుంచి మునగాల సీఐగా బదిలీపై వచ్చిన ఆయన బుధవారం మునగాలలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన సీఐ ప్రతాప లింగానికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు.. ఇల్లు దగ్ధం

**రూ.2 లక్షల నగదు సహా ఇంటి సామగ్రి ఆహుతి**
**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలం కలకోవ గ్రామంలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగడంతో ఓ ఇల్లు దగ్ధమైంది. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.
మంటల్లో ఇంట్లోని సామగ్రితో పాటు దాచుకున్న రూ.2 లక్షల నగదు కూడా దగ్ధమైనట్లు ఇంటి యజమాని గురవయ్య తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అగ్ని ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# నైపుణ్య శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు

**24 రంగాల్లో శిక్షణకు అవకాశం**
**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**



నిరుద్యోగ యువతకు 24 వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు పొందేందుకు అవకాశం ఉందని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. అర్హత ఉన్న యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం, వస్త్రాలు, వాహనాలు, బ్యాంకింగ్-ఆర్థిక సేవలు, నిర్మాణం, ఎలక్ట్రానిక్స్, ఆహార తయారీ, ఆరోగ్య సేవలు, సమాచార సాంకేతిక రంగం, పునరుత్పాదక ఇంధనం, సరుకు రవాణా, నిర్వహణ, మాధ్యమాలు, విక్రయాలు, దూరసంప్రదింపులు, పర్యాటకం తదితర 24 రంగాల్లో నైపుణ్య శిక్షణకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి, విద్యార్హతలకు అనుగుణంగా రంగాన్ని ఎంపిక చేసుకుని శిక్షణ పొందాలని సూచించారు. నిరుద్యోగులు తమ దరఖాస్తులను గ్రామపంచాయతీలో అందజేయవచ్చని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు.

# తల్లారం ప్రభుత్వ బడికి దాతల అండ

**విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు వితరణ చేసిన మేఘావత్ పుణ్యానాయక్**
**చేవెళ్ల,అక్టోబర్ 07 (వుదయం)**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని పలువురు వ్యక్తులు పిలుపునిచ్చారు.చేవెళ్ల మండల పరిధిలోని తల్లారం గ్రామ పంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొండకల్ తండా వార్డు సభ్యుడు మేఘావత్ పుణ్యానాయక్ స్పోర్ట్స్ డ్రెస్‌లను వితరణ చేశారు.ఈ సందర్భంగా మేఘావత్ పుణ్యానాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. విద్యార్థులకు సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. చేవెళ్ల విద్యాధికారి ఎంఈఓ పురందాసు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.కృత్యాధార బోధనను అనుసరిస్తూ విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని కోరారు.పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.మారుమూల ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు సైతం డిజిటల్,నాణ్యమైన బోధన అందిస్తున్నారని తెలిపారు.దాతలు ముందుకు వచ్చి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు కొనగారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తల్లారం వంటి మారుమూల గ్రామంలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.తల్లారం గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు అన్నివిధాలా సహకరిస్తానని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన,డిజిటల్ విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఉపసర్పంచ్ నవాజ్ మాట్లాడుతూ..తల్లారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేఘావత్ పుణ్యానాయక్ స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించడం అభినందనీయమన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలనికోరారు. గ్రామ కార్యదర్శి రోషన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామంలోని యువత, యువజన సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించిన మేఘావత్ పుణ్యానాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పేద విద్యార్థులకు చేయూతనివ్వడం గొప్ప సేవ అని పేర్కొన్నారు.ఉపాధ్యాయుడు కృష్ణయ్య మాట్లాడుతూ..విద్యార్థులు సంతోషంగా చదువుకున్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామ పెద్ద శేఖర్ మాట్లాడుతూ..గ్రామాభివృద్ధితో పాటు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గ్రామస్థుల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులకు సహకరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎం ఈ ఓ పురందాసు, పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొనగారి కృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్, ఉపసర్పంచ్ నవాజ్, గ్రామ కార్యదర్శి రోషన్, ప్రధానోపాధ్యాయులు అక్షయ్, రాజశేఖర్, ఉపాధ్యాయుడు కృష్ణయ్య, ప్రీప్రైమరీ టీచర్ వసీమా,ఆయా వరలక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు పెద్ద చెరువుకు మురికి నీరు

**డబుల్ బెడ్‌రూమ్ STP నిర్లక్ష్యంపై మాజీ ఎంపీటీసీ నర్సింహా ఆగ్రహం**
**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 7)**



తెల్లాపూర్ డివిజన్ కొల్లూరు శివారు పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నుంచి వస్తున్న డ్రైనేజీ మురికి నీరు కొల్లూరు పెద్ద చెరువులోకి చేరడంతో చెరువు కలుషితంగా మారుతోందని కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహా ఆరోపించారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మురుగు నీటి శుద్ధి కోసం ఏర్పాటు చేసిన STP నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు.STP వద్ద ఉన్న మోటర్లు, పంప్‌హౌస్, ఇతర సామగ్రి జంగు పట్టి పాడైపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన STPను అధికారులు మరిచిపోయారా? అని ప్రశ్నించారు. "మాకెందుకులే అన్నట్టుగా అధికారులు వ్యవహరించడం వల్లే కొల్లూరు పెద్ద చెరువు మురికి చెరువుగా మారుతోంది" అని నర్సింహా మండిపడ్డారు. STP సామగ్రి పాడవుతున్నా పర్యవేక్షణ లేకపోవడంపై అధికారుల జీతాల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురికి నీరు చెరువులో కలవడంతో భవిష్యత్తులో పేద ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమనికి



చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డబస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నరెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పుష్పలత తదితరులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మందడి చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మందడి లలితమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మందడి చిదంబ రెడ్డి కుటుంబానికి మండలంలోని ప్రతి ఒక కుటుంబం అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ, మరియు సీనియర్ నాయకులు కేశిరెడ్డి చిన్నారెడ్డి, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, వడ్డేమాన్ రామకృష్ణ, ఎత్తం కృష్ణయ్య, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: డాక్టర్ ప్రియాంక

**బిజినపల్లి, అక్టోబరు 7 (వుదయం ప్రతినిధి):**



కార్డియాక్ అరెస్ట్ కారణంగా ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, దీన్ని నివారించడంలో సీపీఆర్ కీలక పాత్ర పోషిస్తుందని పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక తెలిపారు.
బిజినపల్లి మండలం పాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీపీఆర్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండె ఆగిపోయినప్పుడు వెంటనే చేసే ప్రాణరక్షణ చర్యే సీపీఆర్ అన్నారు. తొలి నిమిషాల్లో ఛాతీపై ఒత్తిడి ఇవ్వడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని, వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.
ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి సీపీఆర్ పై అవగాహన ఉండాలని తెలిపారు.ఆర్‌బీఎస్‌కే డాక్టర్ అక్బర్ ఐదుగురు వలంటీర్ ట్రైనర్లకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శాంతాబాయి, హెల్త్ సూపర్వైజర్ గోవింద సుజాత, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# *ప్రజా సేవే బీజేపీ లక్ష్యం.. దేశ సేవే మోదీ సంకల్పం*

**సంగారెడ్డిలో ఘనంగా సేవా సంకల్ప యాత్ర – జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్న *ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ఈర్ల రాజు ముదిరాజ్***
**పటాన్చెరు (వుదయం):**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప యాత్రలో భాగంగా సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో *ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు జిల్లా అధ్యక్షురాలు గోదావరి గార్లతో కలిసి అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు*. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా సంకల్పాన్ని చాటారు.*ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి మాట్లాడుతూ,*"ప్రజలకు సేవ చేయడం అంటే కేవలం ఒక కార్యక్రమం కాదు.. అది ఒక బాధ్యత. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 25 ఏళ్ల ప్రజా జీవితంలో పదవిని అధికారంగా కాకుండా ప్రజాసేవకు ఒక అవకాశంగా భావించి పనిచేస్తున్నారు. దేశంలోని ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందాలి, ప్రతి యువకుడికి అవకాశాలు లభించాలి, ప్రతి మహిళ ఆత్మగౌరవంతో ముందుకు సాగాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. మోదీ గారి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే సేవా సంకల్ప యాత్ర ప్రధాన ఉద్దేశం." అని అన్నారు.*సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ,*"నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అభివృద్ధి, సంక్షేమం, దేశ భద్రతతో పాటు పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సేవా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, సాధ్యమైనంత మేరకు పరిష్కారానికి కృషి చేయడం మా బాధ్యత. సేవే బీజేపీ కార్యకర్తల సంస్కృతి." అని పేర్కొన్నారు.*అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ,*"ప్రధాని నరేంద్ర మోదీ గారు 'దేశమే ముందు.. ప్రజలే కుటుంబం' అనే భావనతో నిరంతరం పనిచేస్తున్నారు. ఆయన సేవా స్ఫూర్తి ప్రతి బీజేపీ కార్యకర్తకు ఆదర్శం. ప్రజల మధ్య ఉండటం, ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సేవా సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి, సేవా భావాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి కాలనీకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం." అని అన్నారు."ప్రజల కోసం వెలిగించే ప్రతి సేవా జ్యోతి.. దేశ అభివృద్ధికి వెలుగునిచ్చే మార్గదర్శకంగా నిలవాలి. నరేంద్ర మోదీ గారి 'వికసిత్ భారత్' సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. సేవ, సంకల్పం, సమర్పణ అనే మూడు స్ఫూర్తులతో బీజేపీ కార్యకర్తలు ప్రజల కోసం నిరంతరం పని చేస్తారు" అని *ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు*.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీలోకి చేరిన పొద్దుటూరు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు..

**శంకర్ పల్లి అక్టోబర్ 07 (వుదయం)**



శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎంకేపల్లి మాణిక్యం బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాములు గౌడ్, మాజీ ఎమ్మెల్యే రత్నం, ఆధ్వర్యంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, దేశహితం, ధర్మ పరిరక్షణ విధానాల పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మాణిక్యం చేరికతో పొద్దుటూరు గ్రామంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నేషనల్ నెంబర్ ఎల్. ప్రభాకర్ రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు లీలావతి బయానంద్, బీజేవైఎం అధ్యక్షులు కందూరి హరి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకుడు పట్నం మోహన్‌రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ పులకండ్ల రఘుపతిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఏనుగు సంజీవరెడ్డి, మండల బీజేపీ సెక్రటరీ పులకండ్ల గోపాల్‌రెడ్డి, పొద్దుటూరు 7వ వార్డు మెంబర్ సింహం రాజు, గ్రామ సీనియర్ నాయకులు ఎంకేపల్లి రామచంద్రయ్య, మేకల బలవంత్‌రెడ్డి, ఏనుగు గోవర్ధన్‌రెడ్డి, మేకల పాపిరెడ్డి, గౌండ్ల నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడు నెలలు నీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలి: జగ్గారెడ్డి

**సంగారెడ్డి వుదయం**







సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న ఏడు నెలలు తాగునీటి విషయంలో పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలో నెలకొన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, "కాలం చెప్పినట్లు, కాలానికి అనుగుణంగా నడుచుకోవాలి. ఈసారి సరైన వర్షాలు లేవు. మనం సింగూరు డ్యామ్‌పై ఆధారపడి ఉన్నాం. సింగూరుకు వచ్చే నీరు కర్ణాటక, మహారాష్ట్రలో కురిసే వర్షాలపై ఆధారపడి ఉంటుంది. ఎవరినో నిందిస్తే సమస్య పరిష్కారం కాదు. నీళ్లు ఉంటేనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నీటి లభ్యతను బట్టే వినియోగం ఉండాలి" అని పేర్కొన్నారు.సింగూరు ప్రాజెక్టులో 29 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం సుమారు 3 టీఎంసీల నీరు మాత్రమే ఉందని సమావేశంలో అధికారులు వివరించారు. ప్రస్తుతం ఉన్న నీటితో డిసెంబర్ వరకు తాగునీటి సరఫరా కొనసాగించగలమని భావిస్తున్నట్లు తెలిపారు. దసరా తర్వాత రోజు విడిచి రోజు తాగునీరు విడుదల చేయనున్నట్లు మిషన్ భగీరథ ఎస్‌ఈ వెల్లడించారు. నీటి కొరతపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతో పాటు నాలుగు మండలాల గ్రామాల్లో నీటి లభ్యత, పొదుపుపై చాటింపు వేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పాంప్లెట్లు, మైక్‌ల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించాలని చెప్పారు.
ఇళ్లలో నల్లా నీటిని వృథా చేయకుండా అవసరం లేని సమయంలో ట్యాప్‌లను తప్పనిసరిగా మూసివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద పెద్దఎత్తున నీరు వృథా అవుతున్నందున దానిని నియంత్రించాలని సూచించారు. టైమర్ స్టార్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చని సమావేశంలో సూచనలు వచ్చాయి. సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే అంశాన్ని కూడా అధికారులు ప్రతిపాదించారు."వచ్చే ఏడు నెలలు పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ బాధ్యతగా వ్యవహరించి అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి" అని జగ్గారెడ్డి కోరారు. మంజీరా, సింగూరు పరిధిలో మోటార్లతో యథేచ్ఛగా నీటిని తోడటాన్ని నియంత్రించాలని సమావేశంలో పలువురు సూచించారు.మంజీరా బ్యారేజీ నుంచి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నీటి డ్రాయింగ్‌ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించేలా విజ్ఞప్తి చేస్తే, సంగారెడ్డి మున్సిపాలిటీకి మరికొంత కాలం తాగునీటి సరఫరా కొనసాగించే అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించారు. అవసరమైతే మున్సిపాలిటీల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.కంది పరిసర చెరువుల్లో నీరు అందుబాటులో ఉందని, గ్రామంలోని 28 బోర్లకు అవసరమైన మోటార్లు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. మిషన్ భగీరథ సరఫరాలో ప్రెషర్ పెంచితే ఇస్మాయిల్‌ఖాన్‌పేట, హనుమాన్‌నగర్, ఫసల్‌వాడి గ్రామాలకు నీటి సరఫరా మెరుగుపడుతుందని సమావేశంలో ప్రస్తావించారు. కంది మండలం తోపుగొండలో మిషన్ భగీరథ నీరు నెలకు నాలుగుసార్లు మాత్రమే వస్తోందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో పశువులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సర్పంచ్‌లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.
సింగూరు ప్రాజెక్టు నుంచి ఇటీవల నీటిని విడుదల చేసిన అంశంపైనా జగ్గారెడ్డి స్పందించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డ్యామ్ సేఫ్టీ అధికారులు సింగూరు ప్రాజెక్టును పరిశీలించగా, కట్టలో కొంత భాగం దెబ్బతిన్నట్లు గుర్తించి మరమ్మతుల కోసం కొంత నీటిని విడుదల చేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యవేక్షణలో నిపుణుల కమిటీ సూచనల మేరకే నీటిని విడుదల చేసినట్లు చెప్పారు."భవిష్యత్తులో డ్యామ్‌ను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే నీటిని విడుదల చేశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సహజమే కానీ, సాంకేతిక నిపుణుల సూచనల మేరకు తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయం చేయడంలో అర్థం లేదు" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. నియోజకవర్గంలో విద్యుత్ బ్రేక్‌డౌన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారంపై వచ్చే మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు.

## రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



**జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి**

**సూర్యాపేట, అక్టోబర్ 07: వుదయం ప్రతినిధి**

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశురాం మాదిగ అన్నారు. బుధవారం హైదరాబాద్ లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప సభకు తరలి వెళ్లే సందర్భంగా వారు మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి భాషా ఆధ్వర్యంలో దళితుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. దళితుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెడుతూ పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తూర్పుపల్లి రవి, మన్మధ రెడ్డి, వంగూరి రమేష్, రాజు, చిట్యాల సురేందర్, దాసరి వెంకన్న, వెంకటేశ్వర్లు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మునగాల సీఐగా ప్రతాప లింగం బాధ్యతల స్వీకరణ

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**



మునగాల సర్కిల్ పరిధిలో సీఐగా పనిచేసిన రామకృష్ణారెడ్డి కోదాడ రూరల్ సీఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మునగాల సీఐగా ప్రతాప లింగం నియమితులయ్యారు. కోదాడ రూరల్ సీఐగా గతంలో కొద్దిరోజులు పనిచేసిన ప్రతాప లింగం అనంతరం ఐజీ కార్యాలయానికి అటాచ్ అయ్యారు. తాజాగా ఐజీ కార్యాలయం నుంచి మునగాల సీఐగా బదిలీపై వచ్చిన ఆయన బుధవారం మునగాలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది నూతన సీఐ ప్రతాప లింగానికి శుభాకాంక్షలు తెలిపారు.

## చేనేత కార్మికులకు అండగా ఉంటాం

- **కర్నాటి వజ్రమ్మ వెంకటేశంను అభినందించిన మాజీ మంత్రి హరీష్‌రావు**
- **చేనేత రంగ సమస్యలను వివరించిన నాయకులు**

**గట్టుప్పల్, అక్టోబర్ 7 (వుదయం):**



చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్‌రావు స్పష్టం చేశారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర ప్రతినిధిగా ఎన్నికైన గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం బుధవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన వజ్రమ్మ వెంకటేశంను హరీష్‌రావు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత సమస్యలపై చర్చ అనంతరం రాష్ట్రంలో చేనేత రంగానికి ఎదురవుతున్న పలు సమస్యలు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వజ్రమ్మ వెంకటేశం మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, సంక్షేమ ఫలాలు కార్మికులకు సరిగ్గా అందేలా చూడాలని కోరారు. "చేనేత రంగ పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుంది. వారి సమస్యల పరిష్కారానికి పోరాడతాం."ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు నిరంజన్ గౌడ్, జగన్, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్క పౌరుడి సమిష్టి బాధ్యత




**మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO) ఎం.వి. నాయక్**

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా అటవీ అధికారి (DFO) ఆదేశాల మేరకు, బుధవారం ముత్తారం మండలం, మంథని రేంజ్ పరిధిలోని ఆదవి శ్రాంపూర్ గ్రామంలో, మంథని మరియు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్‌లకు చెందిన అటవీ సిబ్బంది స్థానిక ముత్తారం పోలీసుల సహకారంతో సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (చుట్టుముట్టి తనిఖీ కార్యక్రమం) నిర్వహించి దాడులు చేపట్టారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో అధికారులు 2 వేట వలలు, 20 ఉచ్చులు, 1 ఇనుప బోను మరియు 2 కిలోల బైండింగ్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా FRO ఎం.వి.నాయక్ మాట్లాడుతూ, చెట్లను అక్రమంగా నరికివేయడం, వన్యప్రాణులను వేటాడటం చట్టప్రకారం శిక్షార్హమైన నేరాలని హెచ్చరించారు. అటవీ వనరులు మరియు వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అక్రమ వేట లేదా వన్యప్రాణుల వేటకు పాల్పడుతున్నట్లు గుర్తించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, దర్యాపూర్‌ను సందర్శించి విద్యార్థులు మరియు సిబ్బందితో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ఆదివి శ్రాంపూర్ బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్ 444లోని రిజర్వ్ ఫారెస్ట్ (RF)లో ట్రెక్కింగ్ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథనిలో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు (FROలు), ఎం. వినయ్ నాయక్ – FRO, మంథని, టి. సతీష్ కుమార్ – FRO, పెద్దపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు పి. దేవదాస్, ఎన్. రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎం. నరసయ్య, హెచ్. మంగీలాల్, ఎస్.డి. రహిమతుల్లా, ఎం.డి. అమీర్‌ఉద్దీన్ , ముదస్సర్ షా ఖాన్, నహీదా పర్వీన్, ఎం. రవి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు: కె. పవన్ కుమార్, ఎం. శ్రీకాంత్, ఎస్. మేఘ రాజు, కె. తిరుపతి, పి. రంజిత, ఎస్. శ్రావంతి, ఎ. మాధురి, ఎస్. ప్రదీప్ , ఫీల్డ్ బయాలజిస్ట్: ఎం. చంద్రకాంత్, తదిరుతు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకై జరుగుతున్న ఆందోళనకు అఖిల భారత రైతు కూలీ సంఘం సంపూర్ణ మద్దతు

**అఖిల భారత రైతుకూలి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం**

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**




ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలనే డిమాండ్ తో రాజకీయ పార్టీలు అనేక అక్రమాలు జరుగుతున్నప్పటికీ అందులో ప్రత్యక్షంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేరపూరిత పాత్రను ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక బయటపెట్టటంతో ఈ కుట్ర మరింత బట్టబయలైంది.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా, కేంద్రంలోని అధికార బీజేపీ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఎన్నికల వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను అన్యాయంగా తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రాథమిక హక్కులని కాలరాస్తూ ఆరెస్సెస్ ఎజెండా అయిన హిందూ రాజ్య స్థాపన కోసం ఫాసిస్టు ధోరణితో వ్యవహరిస్తున్న బిజెపి అధికారాన్ని శాశ్వతమొనర్చడానికే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పూనుకున్నారు. ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలి. సర్ అక్రమాలపై జ్ఞానేశ్వర్ కుమార్ ను విచారించాలి. వివాదాస్పదమైన 'సర్' (SIR) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. పై డిమాండ్ల సాధనకోసం అక్టోబర్ 6న రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు, అక్టోబర్ 8న 'చలో రాజ్ భవన్' కార్యక్రమానికి రాష్ట్రంలోని తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలతో పాటు కాంగ్రెస్, టీజేఎస్ తదితర రాజకీయ పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ ఆందోళన కార్యక్రమానికి అఖిలభారత రైతు కూలీ సంఘం (AIKMS) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. ఈ ఆందోళనా కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనాలని పిలుపునిస్తున్నాం.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ భూముల సర్వే

- **అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**
- **డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి గుర్తించిన భూములు పరిశీలన ఐటీడీఏ పీవో బి రాహుల్**

**దమ్మపేట అక్టోబర్ 7 ( వుదయం ప్రతినిధి ):**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన మేరకు అశ్వరావుపేట నియోజకవర్గంలోని తాసిల్దార్ లతో ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం నాడు తాసిల్దార్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గిరిజన ప్రజలు అత్యధికంగా నివసిస్తున్న నియోజకవర్గ తాసిల్దార్లతో వారి పరిధిలోని మండలాలలో గుర్తించినటువంటి ప్రభుత్వ స్థలాల గురించి మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గంలోని గిరిజనులు అత్యధిక శాతం నివసిస్తున్న మండలాల లోని గ్రామాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి అనువైన ప్రభుత్వ స్థలాలను తాసిల్దార్ ల ద్వారా గుర్తించామని, అవి గ్రామాలకు దగ్గరగా ఉన్నాయా లేవా వాటికి రోడ్డు కనెక్టివిటీ ఉందా లేదా అదే విధంగా ఎలక్ట్రిక్ లైన్స్ ఉన్నాయా లేవా అని సదుపాయాలు ఉన్నది లేనిది పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తాసిల్దార్లు వారి పరిధి మండలాలలో గుర్తించినటువంటి స్థలాలను దమ్మపేట మరియు ములకలపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో సంబంధిత తాసిల్దారులను తీసుకొని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో అశ్వరావుపేట తాసిల్దార్ కిషోర్, దమ్మపేట తాసిల్దార్ మురళి, అన్నపురెడ్డిపల్లి తాసిల్దార్ స్వర్ణ, చంద్రుగొండ తాసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, పి వి టి జి అధికారి గన్యా పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కొండేటి మల్లయ్య పరామర్శ

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 7**



నల్గొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన హైకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చత్రపతి సతీమణి, మాజీ ఎంపీటీసీ అనురాధ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకన్న, మాజీ శివాలయం చైర్మన్ చనగోని వెంకన్న గౌడ్, చౌగోని సాయిలు, మేడి ఈదయ్య, నర్సింగ్, దుర్గయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు.. ఇల్లు దగ్ధం






**రూ.2 లక్షల నగదు సహా ఇంటి సామగ్రి ఆహుతి**

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

మునగాల మండలం కలకోవ గ్రామంలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగడంతో ఓ ఇల్లు దగ్ధమైంది. ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మంటల్లో ఇంట్లోని సామగ్రితో పాటు దాచుకున్న రూ.2 లక్షల నగదు కూడా దగ్ధమైనట్లు ఇంటి యజమాని గురవయ్య తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అగ్ని ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ భారీ నిరసన



**కొత్త బస్టాండ్ వద్ద టైర్లు దగ్ధం**

**సూర్యాపేట, అక్టోబర్ 7: వుదయం ప్రతినిధి**

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యల సూచనలతో నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభినయ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతుందని రాహుల్ గాంధీ మొదటి నుండి చెబుతున్నా ఎవరూ పట్టించుకోలేదని, నేడు సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరుతో అది తేటతెల్లమైందన్నారు. కమిషన్ లోని మిగతా ఇద్దరు సభ్యుల తీర్మానం లేకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కు మద్దతుగా ఉండే సామాజిక వర్గాల ఓట్లను తొలగించేందుకు భారీ కుట్ర చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జ్ఞానేష్ కుమార్ ను విధుల నుండి తొలగించి అరెస్ట్ చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానోతు సైదులు నాయక్, నాయకులు అక్కినపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, ఇశ్రార్ అహ్మద్, రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి నేత, దంతాల సాయి నవీన్, సాజిత్ ఖాన్, గుణగంటి సైదులు, జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ బాణాల పవన్, కో–ఆర్డినేటర్ వినయ్, మండల అధ్యక్షులు అనిల్ మల్లెపాక, దంతాల నవీన్, ఉపాధ్యక్షులు కప్పల మహేష్, నాయకులు లక్ష్మణ్, రఫీ, ఆదిల్, భార్గవ్, శివ, భారత్, అభి, అనిల్, సుహాస్, మహేష్, పండు, రమేష్, శేఖర్, చిన్నబాబు, ఇస్రర్ అహ్మద్,పగిళ్ల మల్లారెడ్డి,షాదం దామోదర్ రెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి



**ఎమ్మెల్యే జారే**

**దమ్మపేట అక్టోబర్ 8 (వుదయం ప్రతినిధి):**

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ సమస్యలు ప్రజలకు సంబంధించిన వివిధ అంశాలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ దమ్మపేట ఎమ్మార్వో డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళి రెవెన్యూ శాఖకు చెందిన ఐదు మండలాల ఎమ్మార్వోలు ఇతర ముఖ్య అధికారులు సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ప్రజల నుంచి వస్తున్న వినతులు భూ సంబంధిత అంశాలు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై చర్చించారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సమస్యలను అధికారులు సమన్వయంతో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



## అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం

**అనంతగిరి అక్టోబర్ 07 వుదయం**

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో బుధ వారం నుండి ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 1వ రోజు సుమారుగా 130 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు, ఈ కార్యక్రమం లో దాతలు మహారాజపోశకులు శ్రీ బుర్రా పుల్లారెడ్డి – సుధారాణి దంపతులు, పసుమర్తి హరి ప్రకాష్ – ప్రత్యుష దంపతులు,కొండపల్లి వాత్సల్య కుటుంబ సభ్యులు,ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,అర్వపల్లి సత్యనారాయణ,కత్రం బాపూజీరెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్రా నరసింహారెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు, నల్ల భూపాల్ రెడ్డి, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, జగిని ప్రసాద్, బొడ్ల నాగేశ్వరావు, కే. రామారావు, ప్రభాకర్ రమేష్, అయితన బోయిన వెంకటేశ్వర్లు , భక్తులు పాల్గొన్నారు.



## పొన్నాల రాములమ్మ మృతికి బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం

**మునగాల అక్టోబర్ 07(వుదయం):-**

పొన్నాల రాములమ్మ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు ఉదుం కృష్ణ, నారాయణగూడ వాస్తవ్యులు లింగయ్య, లింగంపల్లి నాగబాబు, ఎల్‌పీ రాములు, లింగంపల్లి రాజేష్, ఎస్.కె. జానీ, వల్లోజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్య శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు

- **24 రంగాల్లో శిక్షణకు అవకాశం**
- **మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్**

**మునగాల, అక్టోబర్ 7 (వుదయం):–**

నిరుద్యోగ యువతకు 24 వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు పొందేందుకు అవకాశం ఉందని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. అర్హత ఉన్న యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయం, వస్త్రాలు, వాహనాలు, బ్యాంకింగ్–ఆర్థిక సేవలు, నిర్మాణం, ఎలక్ట్రానిక్స్, ఆహార తయారీ, ఆరోగ్య సేవలు, సమాచార సాంకేతిక రంగం, పునరుత్పాదక ఇంధనం, సరుకు రవాణా, నిర్వహణ, మాధ్యమాలు, విక్రయాలు, దూరసంప్రదింపులు, పర్యాటకం తదితర 24 రంగాల్లో నైపుణ్య శిక్షణకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి, విద్యార్హతలకు అనుగుణంగా రంగాన్ని ఎంపిక చేసుకుని శిక్షణ పొందాలని సూచించారు. నిరుద్యోగులు తమ దరఖాస్తులను గ్రామపంచాయతీలో అందజేయవచ్చని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు.

## పెద్దపల్లిలో ఘనంగా 'సేవ సంకల్ప జ్యోతి యాత్ర ' బైక్ ర్యాలీ!

**ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ పురస్కరించుకుని పెద్దపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ**

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, సుపరిపాలన ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'★లో భాగంగా పెద్దపల్లి పట్టణంలో 'సేవా జ్యోతి యాత్ర–భారీ బైక్ ర్యాలీ'ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్'పై చేసిన ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎల్ఈడీ స్క్రీన్‌పై వీక్షించారు. అనంతరం సేవా సంకల్ప్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. సిరి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా పెద్దపల్లి బస్టాండ్ వరకు ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు బైక్‌లపై పాల్గొని జాతీయ జెండాలు, పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా మూగ జయశ్రీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, దేశ అభివృద్ధి కోసం ప్రధాని చేస్తున్న కృషిని ప్రజలకు వివరించడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే 'వికసిత్ భారత్' లక్ష్యమని, ఈ మహా సంకల్పంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, యాత్రలు ప్రజల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇవ్వడం, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ నేతలు పేర్కొన్నారు. రక్షణ రంగం నుంచి నిత్యావసర వస్తువుల వరకు దేశీయ తయారీని పెంచడంతో పాటు, వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లేందుకే సేవా సంకల్ప జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకే సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ చేపట్టామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని, సర్ పై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసం చేపడుతున్న ఈ ప్రక్రియపై ప్రజలు అపోహలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి నాగపూర్ రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్ కుమార్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అంగన్వాడి చిన్నారులకు పలుకుల పంపిణీ

**ముత్తారం అక్టోబర్ 07(వుదయం ప్రతినిధి):**



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ బుధవారం పలుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. సమాజంలో కేవలం ఒక వ్యక్తిగా కాకుండా వ్యవస్థగా మారి తల్లిదండ్రులు,ప్రజలకు సేవ చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత భేదాలకు అతీతంగా మానవతా విలువలను పెంపొందించుకోవాలని చిన్నారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరుమల, సహాయకురాలు కొండమ్మతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో అదనపు ఆదాయం సాధ్యం



**ముత్తారం అక్టోబర్ 07(వుదయం ప్రతినిధి):**

రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి జే. అనూష బుధవారం తెలిపారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో రైతు పందుల రాజయ్య సాగు చేస్తున్న బంతి పూల తోటను ఆమె సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసుకుని పంటల సాగు చేపడితే రైతులకు మెరుగైన లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు.దసరా,దీపావళి వంటి పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతు రాజయ్య ప్రణాళికాబద్ధంగా బంతి పూల సాగు చేపట్టడం అభినందనీయమన్నారు.సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు,పూల తోటలు వంటి వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి. శశిధర్, రైతులు బగ్గని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరుడి సన్నిధిలో బీసీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

**వేములవాడ, అక్టోబరు 07 (వుదయం ప్రతినిధి) :**



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ బాలమాయాదేవి (ఐఏఎస్) కుటుంబ సమేతంగా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం దర్శించుకున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, క్షేత్ర సంప్రదాయం ప్రకారం కోడె మొక్కు చెల్లించుకున్నారు,అంతకుముందు భీమేశ్వర వసతి గృహానికి చేరుకున్న బాలమాయాదేవికి వేములవాడ ఆర్డీవో కె.ఎస్.బి. కుమారి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకోగా అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ ఏవో జయకుమారి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాలను అందజేశారు. ఏఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ లడ్డూ ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ఆలయ అధికారులు, పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో ఉండాలి.. మెరుగైన వైద్యం అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేములవాడ రూరల్ అక్టోబరు 07 (ఉదయం ప్రతినిధి) :**



వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు,వేములవాడ మండలం హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్‌పేషెంట్ వార్డులు, ఫార్మసీతో పాటు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు ఓపీకి వస్తున్నారు, ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనే వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలతో మాట్లాడిన కలెక్టర్.. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్‌పై ప్రత్యేక దృష్టి ఎన్‌సీడీ స్క్రీనింగ్‌ను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యాధి లక్షణాలను తొలిదశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఖరీఫ్-2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ బి శ్రీరాములు
- కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులు, సామగ్రి అందుబాటులో ఉండాలి
- ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించాలి
- కొనుగోలు కేంద్రాల్లో పరికరాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- ఖరీఫ్–2026 ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**



ఖరీఫ్–2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్–2026 ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం నిల్వకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రణాళికను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మండలాల వారీగా పంట కోతల షెడ్యూల్‌కు అనుగుణంగా అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సమయానికి రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా రైతులకు ముందుగానే సూచనలు అందించాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ బ్యాగుల లభ్యతపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ అవసరమైన సామగ్రి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలు, పరికరాల వినియోగం తదితర అంశాలపై అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎన్‌డబ్ల్యూసీ రీజినల్ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో గిరిజన మినీ గురుకులం మోడల్ స్కూల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**మల్లాపూర్ అక్టోబర్ 07 (ఉదయం విలేకరి)**



మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్య వసతి భోజనం మౌలిక వసతులను పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు విద్యార్థుల హాజరు బోధనా విధానం విద్యార్థుల విద్యా ప్రగతి తాగునీరు పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా సంస్థల్లో అవసరమైన అన్ని వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు ఈ పరిశీలనలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లికొండ నరేష్ జిల్లా విద్యాధికారి కె రాము తహసీల్దార్ ఎంపిడివో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్స్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద**

**పెద్దపల్లి, అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**



పెద్దపల్లి జిల్లాలోని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో (11) పి.ఎం. శ్రీ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ప్రత్యేకావసరాల పిల్లల విద్యాబోధన కోసం తాత్కాలిక పద్ధతిన (ఐదు నెలల కాలానికి) గెస్ట్ స్పెషల్ నీడ్స్ ఎడ్యుకేటర్స్ నియామకానికి అర్హులైన, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలోని పి యం శ్రీ పాఠశాలల్లో పీఎం శ్రీ రామగుండం,జడ్.పి.హెచ్.ఎస్ కమాన్పూర్ ,జడ్.పి.హెచ్.ఎస్. అప్పన్న పేట్, జడ్.పి.హెచ్.ఎస్. పోత్కపల్లి, జడ్.పి.హెచ్.ఎస్. ఏక్లాస్పూర్, టి.జి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్. మేడారం, టి.జి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్. మల్లాపూర్, టి.జి.ఎం.ఎస్. రామగుండం, టి.జి.ఎం.ఎస్. జూలపల్లి, టి.జి.ఎం.ఎస్. మల్యాల్ (శ్రీరాంపూర్), టి.జి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ.ఎస్. మంథనిల్లో ఖాళీగా ఉన్న ఈ పోస్టులకు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 10లోపు ధృవపత్రాలు, దరఖాస్తులు సమర్పించాలని, ఈ నియామకం ద్వారా ఎంపికైన వారికి నెలకు రూ. 16,500/- గౌరవ వేతనంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సంబంధిత విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్‌లను సంప్రదించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైబర్ జాగృకత దివస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన

- డిజిటల్ చెల్లింపులు ఆన్‌లైన్ షాపింగ్ డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలపై అవగాహన తప్పనిసరి
- జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

**కోరుట్ల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**



అక్టోబర్ నెల మొదటి బుధవారం సైబర్ జాగృకత దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిజిటల్ చెల్లింపులు ఆన్‌లైన్ షాపింగ్ డిజిటల్ అరెస్ట్ పెట్టుబడి మోసాలపై జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పాస్ *థింక్ *వెరిఫై అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ పాటిస్తూ అనుమానాస్పద కాల్ సందేశం లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి ఆలోచించి అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలన్నారు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని ఓటీపీ పిన్ సిసివి పాస్‌వర్డ్‌లు యుపిఐ పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని బ్యాంకు అధికారులు పోలీసుల పేరుతో ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని సూచించారు సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని అలాగే cybercrime.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

# త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని రైతుల ఆందోళన

**ముత్తారం అక్టోబర్ 07(వుందాయం ప్రతినిధి):**



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శుక్రవారంపేట గ్రామ రైతులు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ బోర్లకు అవసరమైన విద్యుత్ అందకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటోందని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల కోసం నిరంతరాయంగా త్రీఫేజ్ కరెంట్ అందాల్సి ఉండగా తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో మోటార్లు పనిచేయక పంటలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు నీటి కొరతతో దెబ్బతినే ప్రమాదం ఉందని, వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రైతులకు తగినంత త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

# ఎన్‌హెచ్-63 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**

జాతీయ రహదారి ఎన్‌హెచ్ 63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు తిప్పన్నపేట (16) అనంతారం (03) పోరండ్ల (02) తాటిపల్లి (03) తిమ్మాపూర్ (22) రాయపట్నం (68) కోరుట్ల (2) మేడిపల్లి (04) గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 120 మంది అవార్డు దారుల (అవార్డుస్ ) కేసులపై విచారణ చేపట్టారు ఈ సందర్భంగా భూమి యజమానులు వారి తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు బాధిత రైతుల అభ్యర్థనలు రికార్డులు చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కలెక్టరేట్ జీ సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్ న్యాయవాదులు భూసేకరణ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం లో మృతి చెందిన పలు బాధిత కుటుంబాల పరామర్శ

**అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**



కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ మండలాల్లో పలువురు మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు బాధిత కుటుంబాలను పరామర్శించి అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు మండలంలోని వెంకటాపూర్ మాదాపూర్ గ్రామాలకు చెందిన బర్కామ్ బుచ్చమ్మ మాదాపూర్ మాజీ ప్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి సంజీవరెడ్డి మెట్టుపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించారు బుధవారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన సురకంటి గంగు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సుర్కంటి గంగారం మృతి చెందగా వారి మృతదేహాలకు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి జలపతి రెడ్డి బుచ్చిరెడ్డి కొత్తపల్లి రాజేందర్ కొత్తపెల్లి రాజారెడ్డి ఎల్లాల రాజేష్ బరకం చిట్టిబాబు చేపూరి కృష్ణారెడ్డి పడాలి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో మృతి చెందిన ఆరే లింగం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**

ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి దుబాయ్ షార్జాలో మృతి చెందిన జగిత్యాల పట్టణ 48వ వార్డుకు చెందిన ఆరే లింగం పార్థివ దేహం బుధవారం స్వగృహానికి చేరుకోగా విషయం తెలుసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆరే లింగం పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు లింగం మృతి కుటుంబానికి తీరని లోటని ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆకాంక్షించారు ప్రభుత్వం ద్వారా కుటుంబానికి అండగా ఉంటామన్నారు ఈ పరామర్శలో మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ వంజరీ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు రాములు దాసు బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు.

# అదనపు తరగతులను మంజూరు చేయండి

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసిన ధర్మారం సర్పంచ్ రంజిత్ రెడ్డి**

**కోరుట్ల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**



మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కోరుట్ల మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి మంత్రి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా పరిశీలించిన మంత్రి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రంజిత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం

- గ్రామీణుల ఆరోగ్యమే ప్రాధాన్యత
- ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మల్లాపూర్ అక్టోబర్ 07 (ఉదయం విలేకరి)**



మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి గ్రామీణ ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించి ప్రాథమిక ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభంతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు సాధారణ అనారోగ్య సమస్యలకు ప్రాథమిక చికిత్సతో పాటు ఆరోగ్య పరీక్షలు వైద్య సలహాలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించడమే ప్రజారోగ్యంలో కీలకమన్నారు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు మహిళలు గర్భిణీలు చిన్నారులు వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్ర స్థాయి సిబ్బంది పని చేయాలని సూచించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య మౌలిక వసతులు భవనం వరకు పరిమితం కాకుండా ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించే కేంద్రాలుగా పని చేయాలన్నారు ఉప కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండేలా అవసరమైన సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు ప్రజల ఆరోగ్యం సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ సాతారం ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభతరమయ్యాయని తెలిపారు ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు ఉప కేంద్రం పని తీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు ఆరోగ్య కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు అనంతరం వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన సదుపాయమన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు భరోసా కలుగుతుందని తెలిపారు ప్రాథమిక వైద్యం కోసం గ్రామస్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నర్సింహారావు డీఎం అండ్ హెచ్ఓ సుజాత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ మండల తహసీల్దార్ సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్రాలు ప్రత్యేక నిధులిస్తేనే నగరాభివృద్ధి

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్ అక్టోబర్ 05 (ఉదయం ప్రతినిధి):**

కరీంనగర్ నగరం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేవలం నగరపాలక సంస్థ నిధులతోనే సాధ్యం కాదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మేయర్ శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారికి ఘనస్వాగతం పలికి సత్కరించారు.

అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతమంతా ఒక గ్రామంగా ఉండేదని, తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో ఇక్కడ కనీస రోడ్లు కూడా లేవని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి, కరీంనగర్ నగరానికి వందల కోట్లు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేయాలని గంగుల విజ్ఞప్తి చేశారు. రానున్న రెండేళ్లలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ తర్వాత నగరంలో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, నాయకులు గాదె శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్, స్థానిక డివిజన్ నాయకులు రత్నాకర్, జి.పి.స్వామి, పటేల్ సుధీర్ రెడ్డి, జీకే యువత సభ్యులు మొగులోజు వెంకట్, తోట కోటేశ్వర్, పటేల్ పొన్నం రాజు, మిడిదొడ్డి నవీన్,సంతోష్, తదితర నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కార్మికుల కడుపు కొట్టి.. పండుగలెలా.!?



- పెండింగ్ వేతనాలు, దసరా బోనస్ వెంటనే చెల్లించాలి
- త్వరలోనే పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడి
- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కౌన్సిలర్ కుమ్మరి శంకర్

**వేములవాడ, అక్టోబరు 07 (ఉదయం ప్రతినిధి) :**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్న మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వేములవాడ బీజేపీ నాయకులు మండిపడ్డారు,కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలతో పాటు దసరా బోనస్, పండుగ కానుకలను తక్షణమే అందించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కౌన్సిలర్ కుమ్మరి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేములవాడలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమతో పట్టణం పరిశుభ్రంగా ఉంటే.. వారి కుటుంబాల్లో మాత్రం పండుగ పూట పస్తుల పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు, తెల్లవారుజామునే విధుల్లోకి చేరి వీధులను శుభ్రం చేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పండుగ వేళా.. జీతాల కోసం ఎదురుచూపులా!?..**

జులై నుంచి కార్మికులకు రావాల్సిన వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని నాయకులు ఆరోపించారు. బతుకమ్మ, దసరా పండుగలు సమీపించినా జీతాలు, బోనస్ అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ అవసరాల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు,ప్రతి ఏడాది దసరా సందర్భంగా కార్మికులకు అందించే దుస్తులు, చెప్పులు, నూనె, సబ్బులు, సర్ఫ్ తదితర పండుగ కానుకలను కూడా సక్రమంగా అందించడం లేదని విమర్శించారు. గత ఏడాది నుంచి ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.

**అందరికీ బీమా సౌకర్యం కల్పించాలి..**

మున్సిపాలిటీలో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ సమానంగా చూడాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని తీర్మానాలు చేసినా.. ఆచరణలో మాత్రం ముందడుగు పడలేదని అన్నారు. ప్రతి కార్మికుడికి ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే మున్సిపల్ జనరల్ ఫండ్స్ లేదా ఇతర అందుబాటులో ఉన్న నిధులను సర్దుబాటు చేసి రెండు రోజుల్లోనే పెండింగ్ వేతనాలు, దసరా బోనస్, పండుగ కానుకలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే కార్మికులను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే కార్యాలయం ముట్టడిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, సంటి మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్ సేవా జ్యోతి యాత్ర




**కోరుట్ల అక్టోబర్ 07 (ఉదయం ప్రతినిధి)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడిన సందేశాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ఇన్చార్జీలు రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి పాల్గొని వీక్షించారు అనంతరం సేవా జ్యోతి యాత్రను నిర్వహిస్తూ ర్యాలీగా ముందుకు సాగారు జ్యోతిని చేత బోని సాగిన ఈ ర్యాలీలో ఈ సేవా జ్యోతి యాత్ర లో భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకారం







- బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుంది
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ప్రతి పని చేసే కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు దక్కుతుంది
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య
- కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తా
- తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న లేని వారికి ఖాదీ బోర్డు చైర్మన్ అవసరమా...
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**

మైనార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనపట్ల దినేష్ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావువు లు విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు తో కలిసి నూతన అధ్యక్షులుగా నియామకమైన ఎంఏ నయీమ్ కు నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న ఓటు హక్కును కూడా కాలరాసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ఓట్ చోరీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్ని చైతన్యవంతులు చేయాలని సూచించారు కోరుట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం జువ్వాడి బ్రదర్స్ కృషి చేస్తున్నారని వారి కృషి ఫలితం గానే నేడు జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా కోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ కు రావడం గొప్ప విషయం అన్నారు 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ వ్యవహరించిన తీరు అసెంబ్లీ నియమ నిబంధనలకు విరుద్ధంగా నల్ల టీ షర్టులు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తే అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తే స్పీకర్ను అవమానించిన తీరు చాలా బాధాకరమన్నారు దళితులు ప్రతిపక్ష నేత కేసీఆర్ను ఎర్రబెల్లిలో కలిసి ఎందుకు వెళ్లగా వాళ్ళు వెళ్లిన తర్వాత ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసం అని ఇది దళితులను అవమానించడమే అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు దళితులను ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ నేడు దళితుల్ని అణగదొక్కాలని చూస్తున్నారన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని సంఘం శ్రీరాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ భూమిని అమ్మారని దానిపై పూర్తి విచారణ జరిపించి అట్టి ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణీ చేస్తామన్నారు అనంతరం నందయ్య మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం తను చేస్తున్న కృషి వల్లే తనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కిందని ప్రస్తుతం పదవులు తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ కూడా పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు మైనార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోరుట్ల కోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ కు రావడంలో జువ్వాడి నర్సింగ రావు చాలా కృషి చేశారని రాబోయే రోజుల్లో కోరుట్ల పట్టణానికి చెందిన మహిళలకే జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వబోతున్నామన్నారు కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆత్మ విమర్శన చేసుకొని పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసిందేమీ లేదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని జిల్లాలో ఎక్కడా లేనివిధంగా కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటివరకు 8.16 కోట్ల నిధులను పుష్కరాల కోసం తీసుకురావడం జరిగిందన్నారు ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో 8 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని త్వరలోనే మరో 60 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందజేస్తామన్నారు నామినేటెడ్ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు నామినేటెడ్ పదవులు పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే ఇస్తామని పార్టీలో ఉండి పార్టీకి విరుద్ధంగా పనిచేసే వారికి ఎలాంటి నామినేటెడ్ పదవులు దక్కమన్నారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే గత ఎన్నికల సమయంలో 24 గంటలు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పి నేడు వారంకు ఒక రోజు చుట్టపులాగా వచ్చి పోతున్నాడన్నారు ఇటీవల జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్ధంతి వేడుకల్లో కూడా స్థానిక ఎమ్మెల్యే పాల్గొనపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఖాదీ బోర్డు చైర్మన్ గా ఉన్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గాంధీ జయంతి రోజున కనీసం గాంధీజీ విగ్రహానికి కూడా పూలమాల వేయలేని వ్యక్తి అలాంటి వ్యక్తికి ఖాదీ బోర్డు చైర్మన్ పదవి ఎందుకని ప్రశ్నించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన అనంతరం అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చారన్నారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం పాలిటెక్నిక్ కళాశాల పట్టించుకోలేదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తూ పాలిటెక్నిక్ కళాశాలకు ఒక నూతన భవనాన్ని మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నారన్నారు గతంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణానికి ఆర్టిఏ కార్యాలయాన్ని తీసుకొస్తే గడచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఆర్టిఏ కార్యాలయానికి సొంత బిల్డింగ్ కూడా మంజూరు చేయలేక పోయిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీవీల రోడ్డు రవాణా శాఖ మంత్రి దృష్టికి ఆర్టిఏ కార్యాలయం బిల్డింగ్ విషయాన్ని తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు కోరుట్ల నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి ముఖ్యమంత్రి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు ప్రస్తుతం పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ ఫ్లోర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమయ్య పలువురు సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య విధుల్లో.. సమయపాలన తప్పనిసరి

**చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**



పారిశుద్ధ్య విధుల్లో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ఆదేశించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విధుల్లో ఉండి, తమకు కేటాయించిన ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని సూచించారు. ఆదిలాబాద్ మున్సిపల్ ఫిల్టర్ బెడ్ వద్ద శానిటేషన్ సిబ్బంది, ట్రాక్టర్, టాటా ఏస్ వాహనాల డ్రైవర్లు, శానిటేషన్ జవాన్లు, ఎస్ఐలతో చైర్‌పర్సన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ జనాభా, విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వాహన డ్రైవర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని చెత్తను పూర్తిగా తరలించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే శానిటేషన్ జవాన్లు, ఎస్ఐల ద్వారా లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు శానిటేషన్ సిబ్బంది, వాహన డ్రైవర్లు, జవాన్లు, ఎస్ఐలు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఐ శంకర్, జవాన్లు, శానిటేషన్ సిబ్బంది, వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడి.. అధిక లాభం" మోసానికి సంకేతం

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**



తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, నిమిషాల్లో రుణాలు, తక్షణ ఉద్యోగాలంటూ వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లకు ప్రజలు అత్యాశకు లోనై మోసపోవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. తెలియని కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు ఆగి.. ఆలోచించి.. అడుగు వేయాలని సూచించారు. అక్టోబర్‌ను జాతీయ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ నెలగా నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, డీ4సీ ఏఎస్ఐ సురేందర్, సిబ్బంది శివతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. అత్యాశ, అత్యవసర పరిస్థితులు, తక్షణ రుణాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని తెలిపారు. 'తక్కువ పెట్టుబడి.. అధిక లాభం', 'నిమిషాల్లో లోన్', 'తక్షణ ఉద్యోగం' వంటి ఆఫర్లు కనిపిస్తే వెంటనే నమ్మకుండా ముందుగా ఆలోచించాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింకులు, లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేయడంతో పాటు cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే సమాచారం అందిస్తే నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. 'ఆగండి.. ఆలోచించండి.. అడుగు వేయండి.. సైబర్ మోసాలకు చెక్ పెట్టండి' అని ప్రజలకు సూచించారు.

## పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి, అక్టోబర్ 7 (వుదయం ప్రతినిధి):-**



పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి కొనుగోళ్లపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సీజన్‌లో పత్తికి క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పత్తిలో తేమ శాతం, నాణ్యత, రకాన్ని బట్టి ధరలో మార్పులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు పత్తిని ఇంటి వద్దనే బాగా ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-5779ను సంప్రదించి సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. అలాగే సీసీఐ వాట్సాప్ చాట్‌బాట్ నంబర్ 88972-81111 ద్వారా సీసీఐ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సేవలు, సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. గత సంవత్సరం మాదిరిగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా జిల్లాలోని మద్నూర్‌లో ఉన్న 7 జిన్నింగ్ మిల్లులు, గాంధారిలోని 1 జిన్నింగ్ మిల్లులో పత్తిని విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని 67 రైతు వేదికల్లో 67 తేమ కొలిచే పరికరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావడానికి ముందే రైతు వేదికల వద్ద తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ అధికారి విజయభారతి, అటవీ శాఖ అధికారులు సంధాన, విజయ్, మద్నూర్, గాంధారి మార్కెట్ కమిటీ కార్యదర్శులు, డీఎస్పీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, ఎఫ్‌పీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల కు మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు**

**జగిత్యాల అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలో మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయించడం అభినందనీయమన్నారు అదే విధంగా అదనపు కోర్టు అవసరాల దృష్ట్యా తాత్కాలిక కోర్టు భవనాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ను కోరారు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు అలాగే సీనియర్ న్యాయవాది కొలుగూరి దామోదర్ రావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు బార్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య ప్రధాన కార్యదర్శి ఆందే మారుతి పీపీ బిట్ల నర్సయ్య పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు బుసరపు శ్రీనివాస్ గౌడ్ రాచకొండ శ్రీరాములు సాయిల్ల మురళి నరేందర్ జంగిలి మల్లికార్జున్ జాయింట్ సెక్రటరీ బెజ్జరపు ప్రవీణ్ దితర న్యాయవాదులు పాల్గొన్నారు





## ఆసిఫాబాద్ లో సేవా జ్యోతి యాత్ర

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

ఆసిఫాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వద్దేపల్లి గార్డెన్ లో భారత ప్రధాని నరేంద్ర మోదీ 13 సం. గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మరియు 12 సం. దేశ ప్రధానిగా మొత్తం 25 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హాజరయ్యారు. లైవ్ స్ట్రీమింగ్ విధానంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది గారు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం విచ్చేసిన నాయకులు, కార్యకర్తలతో వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కోట్లాది మంది దేశ ప్రజలను నరేంద్ర మోదీ పాలన స్పృశించిందని, తద్వారా దేశం పురోభివృద్ధి చెందుతున్న తరుణంలో విదేశీ శక్తులు కుట్రలు పన్ని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరియు దేశాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అప్పులు రూ. 10 లక్షల కోట్లు దాటాయని, ప్రతి వ్యక్తిపై రూ. 2.5 లక్షల అప్పు ఉందని తెలిపారు.గత 12 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ. 12 లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని అన్నారు. అనంతరం వద్దేపల్లి గార్డెన్ నుండి కోర్టు చౌరస్తా వరకు సేవా జ్యోతి కాగడ్తో ప్రదర్శనగా వెళ్లి జాతీయ గీతాలపనతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు కోవ విజయ్, అరిగెల మల్లికార్జున్ యాదవ్, నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నార వనజ,కొట్నాక విజయ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 7 (వుదయం):**



మండలంలోని బొల్లారం గ్రామ శివారులో ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన నుక్కని పోచయ్య (44) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసై భార్యతో గొడవపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామ శివారులోని చెరువు కట్టపై ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతుడికి భార్య స్వరూప, కుమార్తె ఉన్నారు. ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.



## క్లీన్ అండ్ గ్రీన్ ఆదిలాబాద్ కోసం సమిష్టి కృషి

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 7:**

నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ కోరారు. "ఆదిలాబాద్ గ్రీన్‌వే–క్లీన్ అండ్ గ్రీన్ సిటీ"లో భాగంగా ఆర్‌ఐఎంఎస్ పరిసరాల్లో క్లీనినెస్, ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, మిస్ ఎర్త్ వాటర్ ఇండియా–2026 విజేత ప్రీతి ముండే, అడిషనల్ కలెక్టర్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. పరిశుభ్రత మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని చైర్‌పర్సన్ అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బషీర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాశాఖలో పెండింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలి
- ప్రతి కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్ఎల్ఎన్ అమలుపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి
- పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి
- విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, అక్టోబర్-07 (వుదయం ప్రతినిధి)**



విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం విద్యాశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలల్లో విద్యాభ్యాస కార్యక్రమాల అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, ఎఫ్ఎల్ఎన్ అమలు, పదో తరగతి ఫలితాలు, పాఠశాలల పరిశుభ్రత, అభివృద్ధి పనులు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి మండలంలోని పాఠశాలల్లో విద్యాభ్యాస కార్యక్రమాలకు సంబంధించిన అన్ని పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, పెండింగ్ పనులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు అవసరమైన బోధనా పద్ధతులను అమలు చేయాలని తెలిపారు. ప్రతి కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్) అమలుపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పాఠశాలలో ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో గుర్తించి, వారి అభ్యసన పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఉత్తమ బోధనా పద్ధతులను పాటించాలని తెలిపారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వెనుకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన అదనపు బోధన అందిస్తూ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అల్పాహారం నాణ్యతగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

ప్రతి మండల విద్యాశాఖ అధికారి తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు సంబంధించిన అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**మంచిర్యాల /అక్టోబర్ 07(వుదయం ప్రతినిధి)**



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ ఫయాజ్ లతో కలిసి సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసే పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజన విద్యార్థికి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ అందేలా చర్యలు

- ఈ నెలాఖరులోగా దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్

**జగిత్యాల అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన గిరిజన విద్యార్థులందరూ ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ ఆదేశించారు అర్హత ఉన్న ఒక్క విద్యార్థి కూడా స్కాలర్‌షిప్‌కు దూరం కాకుండా ఈ నెలాఖరులోగా 100 శాతం దరఖాస్తులు పూర్తయ్యేలా పాఠశాలల వారిగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు కేజీబీవీలు మోడల్ స్కూళ్లు మరియు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు అర్హులని తెలిపారు కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయల లోపు ఉన్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు అర్హులైన విద్యార్థులు ఈ పాస్ పోర్టల్ ద్వారా ఈ నెలాఖరులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు విద్యార్థులకు అవసరమైన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు మండల విద్యాధికారులు సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని అర్హులైన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు బ్యాంకు ఖాతాలు లేని విద్యార్థుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు ఎల్‌డీఎం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సహకారంతో అర్హులైన విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిపించాలని పేర్కొన్నారు స్కాలర్ షిప్ మొత్తాలు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా జమయ్యేలా అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు పాఠశాలల వారిగా అర్హులైన విద్యార్థుల వివరాలను సేకరించి దరఖాస్తు చేసిన వారి సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు దరఖాస్తుల ప్రక్రియలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి విద్యార్థులకు అవసరమైన తగిన సహాయాన్ని అందించాలని ఆదేశించారు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్ పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి చేరవేయడమే లక్ష్యంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు జిల్లాలో అర్హులైన గిరిజన విద్యార్థులందరికీ 100 శాతం స్కాలర్‌షిప్‌లు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు ఈ సమీక్షా సమావేశంలో డీటీడీఓ పల్లికొండ నరేష్ డీఈఓ కె రాము ఎల్‌డీఎం రాము సంబంధిత అధికారులు మండల విద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి
- కలెక్టర్ తో కలిసి ఎక్సైజ్ అధికారులతో సమీక్ష

**నిజామాబాద్, అక్టోబర్ 07 :**



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సమీక్ష జరిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో పల్లెల్లో గుడుంబా, నాటుసారా విక్రయాలు మళ్ళీ మొదలైనట్లు తెలుస్తోందని, ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే ఇలాంటి మత్తు పదార్థాల నిరోధానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. యువకులు, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తూ వారి భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న గంజాయి విక్రయాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఎన్ ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని, ఎక్కడ కూడా మత్తు పదార్థాల జాడ కానరాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కల్తీకల్లు విక్రయాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడైనా కల్తీ కల్లు కారణంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే, అందుకు ఎక్సైజ్ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగిస్తున్న అల్ప్రాజోలం, డైజోఫాం, క్లోరోఫాం ఎక్కడి నుండి వస్తుంది, సరఫరాదారులు ఎవరు అనే మూలాలను అన్వేషించి, సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అవసరమైతే పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని, జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం, గుడుంబా, నాటుసారా వంటివి ఉనికిలో లేకుండా జిల్లాను మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.శ్రీధర్, సూపరింటెండెంట్ నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పోస్టర్ ఆవిష్కరణ



**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్: (వుదయం ప్రతినిధి)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారిగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా 12వ తెలంగాణ రాష్ట్ర సబ్–జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్–2026 (U–10, U–12, U–14 బాల బాలికలు) పోస్టర్‌ను బుధవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జిల్లా కలెక్టర్ కె.హరిత ఆవిష్కరించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు అక్టోబర్ 11, 2026న ఆసిఫాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలికలు) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 1,500 మంది అథ్లెట్లు, 200 మంది టెక్నికల్ అఫీషియల్స్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.. గిరిజన జిల్లా అయిన ఆసిఫాబాద్‌లో ఇంత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. పోటీల విజయవంతమైన నిర్వహణకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చిన్నారుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.

జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ.. సుమారు 1,500 మంది చిన్నారులు పాల్గొనే ఈ మహా క్రీడా సంగమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలకు వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఆసిఫాబాద్ జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి దత్తారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జె. అంజాజీ, ఏసీఎంవో ఉద్దవ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్, యంగ్ ఇండియా నోడల్ ఆఫీసర్ మీనా రెడ్డి, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి. హైమద్, కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఆవరణలో గంజాయి సాగు..

- పోలీసుల దాడిలో మూడు మొక్కలు స్వాధీనం
- నిందితుడిపై కేసు నమోదు

**కోటపల్లి మండలం వుదయం**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో కోటపల్లి రాజశేఖర్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జె.లక్ష్మణరావు పోలీసు సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు ఎదుళ్లబంధం గ్రామానికి చెందిన దుర్గం మహేష్ (33), తండ్రి చంద్రయ్య ఇంటి ఆవరణలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ సాగు చేస్తున్న మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొక్కలను వ్యవసాయ శాఖ ఏఈఓ పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించారు. వీటిలో రెండు మొక్కలు 12 అంగుళాలు,మరో మొక్క 14 అంగుళాల ఎత్తు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మూడు మొక్కల విలువ సుమారు రూ.4,600 ఉంటుందని అంచనా వేశారు. గంజాయి సాగు, విక్రయాలు,రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.

# జగిత్యాలలో వికసిత్ భారత్ సంకల్ప సభ సేవా జ్యోతి యాత్ర



**జగిత్యాల అక్టోబర్ 07 (వుదయం ప్రతినిధి)**

బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా జిల్లా కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప సభ సేవా జ్యోతి యాత్ర బుధవారం నిర్వహించారు ప్రధాని మోదీ 25 ఏళ్ల సుపరిపాలన జన్మదినం పురస్కరించుకొని ఎస్వీఎల్ఆర్ గార్డెన్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని నాయకులు కార్యకర్తలు వీక్షించారు ఎస్వీఎల్ఆర్ గార్డెన్ నుంచి తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వరకు సేవా జ్యోతి పాదయాత్రలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వి మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశం అభివృద్ధికి ముందుకు సాగుతోందన్నారు 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు సేవాల ద్వారా సమాజానికి చేరువ కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అనంతరం.బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరిబాబు మాట్లాడుతూ సేవా.సంకల్ప్ అభియాన్ లో భాగంగా జిల్లాలో ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాల విస్తృతంగా చేపడుతున్నాం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు అనంతరం బీజేపీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని .తెలిపారు

అనంతరం ఎస్వీఎల్ఆర్ గార్డెన్ నుంచి ప్రారంభమైన సేవా జ్యోతి పాదయాత్ర తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వరకు కొనసాగింది నాయకులు కార్యకర్తలు సేవా సంకల్పం వికసిత్ భారత్ లక్ష్యానికి సంబంధించిన నినాదాలతో పాదయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్ నలవాల తిరుపతి పిల్లి శ్రీనివాస్ ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి యువ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇట్టేడి శేఖర్ రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి మ్యాదరి అశోక్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ ఆఫీస్ కార్యదర్శి జుంబర్తి దివాకర్ పాత రమేష్ మర్రిపల్లి సత్యం ఆకుల మహేష్ మల్లారెడ్డి దొనకిల నవీన్ భాస్కర్ కుమ్మరి తిరుపతి పంచరి విజయ్ సింగం పద్మ మంచే రాజేష్ డీటీ వెంకటేష్ పూదరి పవన్ బన్న సంజీవ్ వివిధ మండలాల అధ్యక్షులు మోర్చాల కార్యవర్గ సభ్యులు బీజేపీ నాయకులు ఎస్సీ మోర్చా యువ మోర్చా మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్‌కు సన్మానం

**కాలాలి సురేందర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు**

**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 7 (వుదయం):**

మాల్‌తుమ్మెద సొసైటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాలాలి సురేందర్‌గౌడ్‌ను అల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడు దేవసోత్ రమేష్, గిరిజన శక్తి మాజీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని మోహన్ నాయక్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో బంజారా సర్పంచ్ సురేష్, నరేష్, బిల్య తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.







# టీయూడబ్ల్యూజే ఐజేయూ తృతీయ జిల్లా సమావేశం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), అక్టోబర్ 7:**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) ఆధ్వర్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో తృతీయ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, సంక్షేమం, భద్రత తదితర అంశాలపై చర్చించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, రైల్వే పాసులు, హెల్త్ కార్డులు అందించడంతో పాటు సంక్షేమానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర నాయకులు కోరారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి సమాచార వారధులుగా పనిచేస్తున్నారని కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

**జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

సమావేశంలో టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, కోశాధికారిగా ఆడప సతీష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రకాష్ గౌడ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఐజేయూ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర నాయకులు తెలిపారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

**ఆసిఫాబాద్,( ఉదయం ప్రతినిధి):**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ సమాఖ్య, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. చేయూత పింఛన్ల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని, స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

# మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



- గోపాల్‌పేట పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం
- చైర్మన్ సురేందర్‌గౌడ్‌తో పాటు డైరెక్టర్లకు సన్మానం
- కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు

**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 7 (వుదయం):**

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మాల్‌తుమ్మెద సింగిల్ విండో సొసైటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ కలాలి సురేందర్‌గౌడ్, డైరెక్టర్లను గోపాల్‌పేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ వంశీ కృష్ణగౌడ్, సొసైటీ చైర్మన్ సురేందర్‌గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మురళీమోహన్‌గౌడ్, ఉపసర్పంచ్ గులాబ్ హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, వెంకన్న, సుగుణ, పద్మ, యాదమ్మ, భీమయ్య, రాజపేట యాదగిరి, యాదులు, విక్రమ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో 'బేబీ' బ్యూటీ సందడి.. వెంకటేశ్వర మాల్ ప్రారంభం

**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి) అక్టోబరు 7:**



ప్రముఖ సినీ నటి, 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య సందడితో ఆదిలాబాద్ నగరంలో వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాల్ నిర్వాహకులు నల్ల లక్ష్మి వెంకట నారాయణ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వైష్ణవి చైతన్యతో పాటు మిస్ ఎర్త్ వాటర్ ఇండియా ప్రీతి ముండే పాల్గొని సందడి చేశారు. ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సినీ నటి వైష్ణవి చైతన్య, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, ప్రీతి ముండేతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వెంకటేశ్వర షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నగరంలో నూతనంగా ఆధునిక షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలకు మరిన్ని షాపింగ్ అవకాశాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ, మెరుగైన సేవలతో ఈ మాల్ జిల్లా ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. మాల్ విజయవంతం కావాలని కోరుకుంటూ నిర్వాహకులు నల్ల లక్ష్మి వెంకట నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. సినీ నటి వైష్ణవి చైతన్య రాకతో షాపింగ్ మాల్ ప్రాంగణమంతా అభిమానులు, నగరవాసుల కోలాహలంతో ఉత్సాహభరితంగా మారింది. 'బేబీ' బ్యూటీని చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, నల్ల పావని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమనికి చిన్నంబావి మండల బిఆర్ఎస్ నాయకుల హాజరు

- మండల సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి
- మండల సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ

**చిన్నంబావి మండలం 07 వుదయం రిపోర్టర్**



చిన్నంబావి మండల కేంద్రంలోని గడ్డబస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబరెడ్డి మాతృమూర్తి మందడి లలితమ్మ దశదినకర్మ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరై మందడి లలితమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, దొడ్ల శ్రీధర్ రెడ్డి తదితరులు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మందడి చిదంబరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మందడి చిదంబరెడ్డి కుటుంబానికి మండలంలోని ప్రతి ఒక కుటుంబం అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు సీనియర్ నాయకులు ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, రిపోర్టర్లు చారకొండ బాబు, సంపంగి శ్రీనివాసులు,పబ్బ రామన్ గౌడ్, జింకల కిరణ్ కుమార్, కోళ్ల ఆంజనేయులు, పెరుమళ్ళ వెంకటేశు రిపోర్టర్లు మరియు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో రైతులకు అధిక ఆదాయం

- పండ్లతోటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలి
- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



రైతుల ఆదాయం పెంచేందుకు పంటల మార్పిడితో పాటు పండ్లతోటలు, కూరగాయల సాగును ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఏ.కోదండరామిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘం భవనంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కిసాన్ మేళా–2026ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యవసాయ, అనుబంధ రంగాలు, విత్తన సంస్థలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు సంబంధించిన స్టాళ్లను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంటల మార్పిడితో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, అధిక ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రాంతాల వారీగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటలను నేరుగా విక్రయించుకునేలా ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషన్ ఏజెంట్ల ప్రమేయం లేకుండా రైతులకు న్యాయమైన ధర లభించే విధంగా మార్కెటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ సాగులో మెట్ట పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పత్తి, వరితో పాటు సంప్రదాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.జిల్లా కలెక్టర్ కె.హైమావతి మాట్లాడుతూ వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమన్నారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా మక్క, జొన్న, శనగ, కంది, సన్‌ఫ్లవర్, ఆయిల్‌పామ్, ఆముదం, జనుము వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. పంటల మార్పిడితో భూసారం పెరగడంతో పాటు దిగుబడులు మెరుగుపడతాయన్నారు. జిల్లాలోని రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగులో ఆదర్శంగా నిలవాలని కోరారు. పంట పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న అభ్యుదయ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, సిద్దిపేట డివిజన్ ఆత్మ చైర్మన్ పూజల గోపికృష్ణ, ఇతర డివిజన్ల ఆత్మ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**సంగారెడ్డి, అక్టోబర్ 7:-వుదయం**



రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టి, ప్రమాద మరణాలను తగ్గించాలని రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబరితి, సూచించారు. రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ సమీక్ష నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ, రవాణా శాఖ కమిషనర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా సమగ్ర రోడ్డు భద్రతా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, డి ఎం ఎం హెచ్ ఓ, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ ఎ ఐ, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.